/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
శనివారం
15-07-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 190
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM


ఆషాఢ మాసం, శనివారం, తిథి : త్రయోదశి సా.08.32 వరకు, నక్షత్రం: మృగశిర, తె :12.00 వరకు, వర్జ్యం: ఉ.09.35-11.20 వరకు, దుర్ముహూర్తం: ఉ.07.37-08.29 వరకు, రాహుకాలం: ఉ.09.44-10.44 వరకు

## చంద్రయాన్-3 సక్సెస్



జాబిల్లి వైపు దూసుకెళ్లిన రాకెట్

ఇస్రో మరో రికార్డు సృష్టించింది

నింగిలోకి దూసుకెళ్లిన చంద్రయాన్-3

చంద్రయాన్ -3 బరువు 3,900 కిలోలు

ఆగస్టు 23 లేదా 24న జాబిల్లిపై అడుగు పెట్టనున్న చంద్రయాన్-3

భారతీయుల కలలను మోసుకెళ్లిన చంద్రయాన్

మన శాస్త్రవేత్తల పట్టుదలకి, నిబద్ధతకి నిదర్శనం

ప్రయోగం విజయవంతంపై రాష్ట్రపతి, ప్రధాని అభినందనలు

ఇస్రో బృందానికి సీఎం జగన్ అభినందనలు

శాస్త్రవేత్తలకు సీఎం కేసీఆర్ అభినందనలు

**చందమామ ప్రయాణం అంటే అన్ని దేశాలకు ఆసక్తి ఎక్కువే. అక్కడికి వెళ్లాలని మనిషి జీవించడానికి అనుకూలమైన వాతావరణం ఉందా.. తదితర కోణాల్లో ప్రయోగాలు చేయడానికి తప్పకుండా వెళ్లాలని చాలా దేశాలు కోరుకుంటాయి. అందులో భాగంగా కొన్ని దేశాలు సక్సెస్ అయ్యాయి. మరో కొన్ని ఫెయిల్ అయ్యాయి. ఇప్పుడు భారత్ మరో ప్రయోగం ప్రపంచ దేశాలను మన వైపు తిప్పుకునేలా చేసింది.**

**శ్రీహరికోట, జూలై 14 (మనం న్యూస్):** ఇస్రో మరో రికార్డు సృష్టించింది. చంద్రుడి దిశగా చంద్రయాన్-3 పయనమైంది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ సెంటర్ నుంచి ఎల్వీఎం3 ఎం4 రాకెట్ నింగిలోకి దూసుకువెళ్లింది. చంద్రయాన్ స్పేస్‌క్రాఫ్ట్‌ను ఆ రాకెట్ మోసుకువెళ్లింది. శుక్రవారం మధ్యాహ్నం 2.35 నిమిషాలకు రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఆ తర్వాత అన్ని దశల్లోనూ ఆ రాకెట్ బూస్టర్లు సక్రమంగా మండాయి. ల్యాండర్, రోవర్‌తో చంద్రయాన్3 వెళ్తోంది. ఆగస్టు 23వ తేదీన చంద్రుడిపై ఆ ల్యాండర్ దిగే అవకాశాలు ఉన్నాయి. చంద్రుడి ఉపరితలాన్ని అధ్యయనం చేసేందుకు పేలోడ్‌లో ప్రత్యేక పరికరాన్ని పంపుతున్నారు. నిప్పులు చెరుగుతూ రాకెట్ గగనతలంలోకి పయనమైంది. కక్ష్యలోకి ప్రవేశించిన స్పేస్‌క్రాఫ్ట్ చంద్రుడి దిశగా వెళ్తున్నట్లు ఇస్రో చీఫ్ చెప్పారు. చంద్రయాన్3 ప్రయోగం విజయవంతం కావడంతో శ్రీహరికోటలో ఇస్రో శావేత్తలు సంబరాలు చేసుకున్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చంద్రయాన్3 భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ చేపట్టడంతో ప్రపంచమంతా ఆసక్తిగా చూస్తోంది. చంద్రయాన్-3లో ల్యాండర్, రోవర్, ప్రొపల్షన్ మాడ్యూల్ ఉన్నాయి. దీని బరువు దాదాపు 3,900 కిలోగ్రాములు. స్పేస్‌క్రాఫ్ట్ కోసం భూమి నుండి చంద్రునికి ప్రయాణం ..మిగతా 2లో



**ఇండియా కలలను నిజం చేయాలి**

ఇస్రో శాస్త్రవేత్తలకు ప్రధాని మోడీ అభినందన 2

## భారత్, ఫ్రాన్స్ స్నేహం విడదీయరానిది

ప్రధానికి అరుదైన ఫ్రాన్స్ అత్యున్నత పురస్కారం

నేను చాలాసార్లు ఫ్రాన్స్‌కు వచ్చాను.. కానీ ఈసారి నా పర్యటన ప్రత్యేకమైనది

ప్రధాని నరేంద్ర మోదీ 2



## ఆకస్మిక వరదలతో అతలాకుతలం



ఉత్తరాది వర్షాలకు 145మంది మృత్యువాత

హిమాచల్ వరదల్లో అత్యధికంగా 91 మంది మృతి

యూపీలోనూ భారీ వర్షాలు

పొంగి ప్రవహిస్తున్న శారదానది

నదిలో కొట్టుకుపోయిన పాఠశాల

రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరిక 2

# డ్రోన్ల ద్వారా రైతులకు మేలు





వ్యవసాయ రంగంలో బహుళ ప్రయోజనాలు పొందాలి

ఆర్బీకే స్థాయిలో భూసార పరీక్షలు చేసే స్థాయికి ఎదగాలి

ఫుడ్ ప్రాసెసింగ్ విషయంలో మరింత ముందుకు వెళ్లాలి

గోడౌన్లు, కలెక్షన్ సెంటర్లు, కోల్డ్ రూమ్స్ నిర్మాణాన్ని పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం ఆదేశం

వ్యవసాయ, ఉద్యానవనశాఖలపై సీఎం జగన్ సమీక్ష



**అమరావతి, జూలై 14 (మనం న్యూస్):** వ్యవసాయ రంగంలో డ్రోన్లను విస్తృతంగా వినియోగించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. డ్రోన్ టెక్నాలజీ ద్వారా వ్యవసాయ రంగంలో బహుళ ప్రయోజనాలు పొందాలని పేర్కొన్నారు. ఈ మేరకు వ్యవసాయ, ఉద్యానవనశాఖలపై శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఖరీఫ్ సన్నద్ధతతో పాటు వ్యవసాయ అనుబంధశాఖల్లో చేపడుతున్న కార్యక్రమాల ప్రగతిని అధికారులు సీఎంకు వివరించారు. ఈ-క్రాపింగ్‌లో జియో ఫెన్సింగ్ ఫీచర్ కూడా కొత్తగా ప్రవేశపెట్టామని అధికారులు తెలిపారు. ఖరీఫ్ పంటల ఈ- క్రాపింగ్ మొదలైందని, ఈసారి ముందస్తుగానే మొదలుపెట్టామని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు డేటాను అప్లోడ్ చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. ఇప్పటికే పురుగు మందుల వినియోగం లాంటి కార్యక్రమాలు డ్రోన్ల ద్వారా చేస్తున్నామని తెలిపారు. ఇదే కాకుండా డ్రోన్ల ద్వారా భూసార పరీక్షలు చేయించే పరిస్థితిని తీసుకురావాలని తెలిపారు. తద్వారా ఆర్బీకే స్థాయిలో భూసార పరీక్షలు చేసే స్థాయికి ఎదగాలని చెప్పారు. భూసార పరీక్షలను క్రమం తప్పకుండా ఎప్పటికప్పుడు డ్రోన్ల ద్వారా తెలుసుకునే పరిస్థితి వస్తే.. ప్లాంట్ డాక్టర్ కాన్సెప్ట్‌ను సమర్థవంతంగా అమలు చేసే అవకాశం ఉంటుందన్నారు. డ్రోన్ల ద్వారా డేటా కూడా కచ్చితత్వంతో ఉండేందుకు అవకాశం ఉంటుందని సీఎం జగన్ తెలిపారు. దీంతో పాటు పంట దిగుబడులపై అంచనాలకు కూడా డ్రోన్లను వినియోగిస్తున్నారని చెప్పారు. ఇప్పటికే వరి దిగుబడులపై డ్రోన్ల ద్వారా అంచనాలు పొందేలా ..మిగతా 2లో



చెత్త పాలన వచ్చాకే..

## చెత్త పన్ను

జగన్ కొంపలంటిస్తారు.. పవన్ గుండెలంటిస్తారు

జగన్.. జగ్గూభాయ్.. జగ్గూ.. రేపట్నుంచి ఏమంటానో నాకే తెలీదు

ఎంత మంది జగన్లు వచ్చినా ఎదుర్కొంటాం.. : పవన్ కల్యాణ్

**తణుకు, జూలై 14 (మనం న్యూస్):** సీఎం జగన్ మద్యపాన ప్రియుల పొట్టకొట్టి రూ.30వేల కోట్లు కొట్టేశారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆరోపించారు. ధరలు పెంచాడు కాబట్టే పరదాలు కట్టుకుని తిరుగుతున్నాడంటూ ఎద్దేవా చేశారు. వారాహి విజయయాత్రలో భాగంగా తణుకులో నిర్వహించిన బహిరంగ సభలో పవన్ ప్రసంగించారు. 'బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి రాజ్యాంగాన్ని గౌరవించనప్పుడు మిమ్మల్ని మేమెందుకు గౌరవిస్తాం'' అన్నారు. విడివాడ రామచంద్రరావుకు నా క్షమాపణలు. ఇక్కడ సీటు ఇచ్చిన వ్యక్తి ..మిగతా 2లో



## దేశంలో 10లక్షల ఉద్యోగ ఖాళీలు

ఉద్యోగాల భర్తీలో మోడీ యువతకు మోసం

కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వాలు దొందు దొందే

పిసిసి మీడియా ఛైర్మన్ తులసి రెడ్డి 2

## మహిళల్లో పొదుపు శక్తిని పెంచాం



- ఆడబిడ్డలకు అండగా నిలిచిన ఘనత టీడీపీదే
- మహిళల ఓర్పు, సహనానికి నా సలాం
- ఇళ్ల పట్టాలు మహిళల పేరునే ఇచ్చాం
- ఉద్యోగాల్లో రిజర్వేషన్లతో ఆడబిడ్డలకు అవకాశాలు
- సైకో పాలనలో ఆడవాళ్లకు రక్షణ లేకుండా పోయింది
- మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన చంద్రబాబు

**అమరావతి, జూలై 14 (మనం న్యూస్):** ఉద్యోగాల్లో రిజర్వేషన్ల వల్ల ఆడవారికి అవకాశాలు పెరిగాయని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. సంపద సృష్టించడం తెలిసిన పార్టీ టీడీపీ అని చెప్పుకొచ్చారు. శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో మహాశక్తి చైతన్య ..మిగతా 2లో

## వివేకా హత్యకేసులో జగన్‌దే కీలక పాత్ర

జగన్ పాత్రపై సీబీఐ విచారణ జరగాలి

నాపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిని వదిలిపెట్ట

మీడియా సమావేశంలో లోకేశ్ స్పష్టీకరణ



**గుంటూరు, జూలై 14 (మనం న్యూస్):** మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో జగన్ పాత్రపై సీబీఐ విచారణ జరగాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మంగళగిరిలో మీడియాతో మాట్లాడుతూ.. సీబీఐ ఛార్జిషీట్‌లో ఇప్పుడెవరు ఉన్నారో అందరికీ తెలుసన్నారు. వైసిపి ఎమ్మెల్యేలపై తాను చేస్తున్న ఆరోపణలకు కట్టుబడి ఉన్నట్లు లోకేశ్ స్పష్టం చేశారు. అధికారంలోకి రాగానే సిట్ ఏర్పాటు చేసి ..మిగతా 2లో

**మంచిమాట**

నిరంతరం వెలుగునిచ్చే సూర్యున్ని చూసి చీకటి భయపడుతుంది. అలాగే నిరంతరం కష్టపడేవాడిని చూసి ఓటమి భయపడుతుంది.

**శుభోదయం**



## మహిళా కమిషన్‌ను పవన్ గౌరవించడం లేదు

మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ

**అమరావతి, జూలై 14 (మనం న్యూస్):** సచివాలయంలో శుక్రవారం మహిళల ఆత్మగౌరవ దినోత్సవం నిర్వహించారు. మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మహిళలపై సోషల్ మీడియాలో అసభ్య పోస్టులపై చర్చించారు. మహిళలు ఆత్మగౌరవంతో జీవించేలా తీసుకోవాల్సిన చర్యలపై సచివాలయ మహిళా ఉద్యోగుల సూచనలను మహిళా కమిషన్ తీసుకుంది. మహిళల ఆత్మగౌరవ దినోత్సవానికి మద్దతుగా సెక్రెటరియేట్లోని మహిళా అధికారులు, ఉద్యోగినీలు ..మిగతా 2లో

## ఉద్యోగాల కల్పనలో కాగ్నవి ఖ్యాతి

ఎస్ఆర్ఎంతో సహకారం కోసం కాగ్నవి ఇండియా ఒప్పందం




**తిరుపతి, జూలై 14, (మనం న్యూస్):** జపాన్‌లోని మానవ వనరుల సేవల్లో ప్రఖ్యాతి చెందిన కాగ్నవి ఇండియా, భారత్ లోని ఎడ్యుకేషనల్ కన్సల్టింగ్ గ్రూప్ ఎస్ఆర్ఎం గ్రూప్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌కు ఇంజినీర్ల నైపుణ్యాన్ని ఉపయోగించి ఉద్యోగాల కల్పనలో కాగ్నవి ఖ్యాతి చెందింది. వీరు ..మిగతా 2లో

## భారత్, ఫ్రాన్స్ స్నేహం విడదీయరానిది

పారిస్, జూలై 14 : పారిస్‌లో అడుగు పెట్టిన ప్రధాని నరేంద్ర మోదీకి.. ఫ్రాన్స్ ప్రధాని బోర్న్ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. అక్కడి భారతీయులను ఉద్దేశించి ప్రసంగించేందుకు ఫ్రెంచ్ రాజధానిలోని లా సీన్ మ్యూజికేల్ చేరుకున్నారు. ఈ క్రమంలోనే ఆయన ఓ సభలో మాట్లాడుతూ.. 'భారత్, ఫ్రాన్స్ మధ్య విడదీయరాని స్నేహం' గురించి ప్రస్తావించారు. తాను చాలాసార్లు ఫ్రాన్స్‌కు వచ్చానని.. కానీ ఈసారి నా పర్యటన ప్రత్యేకమైనదని మోదీ వివరించారు. తనను ఆహ్వానించి నందుకు ఫ్రాన్స్ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీకి ఫ్రాన్స్‌లో అడుగు పెట్టిన వెంటనే ఆయనకు మిలిటరీ స్థాయిలో స్వాగతం లభించింది. ఇలాంటి అరుదైన గౌరవం పొందిన తొలి భారత ప్రధానిగా మోదీ రికార్డు సృష్టించారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్‌తో పాటు ఆయన సతీమణి మోదీని ఆహ్వానించారు. ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీకి.. ఆ దేశ అత్యున్నత పురస్కారాన్ని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ప్రదానం చేశారు. అధికారిక ప్రకటన ప్రకారం, మాక్రాన్ ప్రధాని మోదీకి 'గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది లెజియన్ ఆఫ్ ఆనర్'ని అందించారు. ఇది సైనికులకు ఇచ్చే అత్యున్నత ఫ్రెంచ్ గౌరవం. దీంతో ఈ ఘనత అందుకున్న తొలి భారత ప్రధానిగా మోదీ నిలిచారు. ఎలిసీ ప్యాలెస్లో జరిగిన ఈ కార్యక్రమం తరువాత, ప్రధాని మోదీ భారతదేశ ప్రజల తరపున ఫ్రెంచ్ అధ్యక్షుడు మాక్రాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుక ఆనంతరం.. ఫ్రాన్స్ అధ్యక్షుడు ప్రధాని మోదీకి ప్రైవేట్ డిన్నర్ ఇచ్చారు. 'ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి జూలై13, 2023న ఫ్రాన్స్ అత్యున్నత పురస్కారమైన గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది లెజియన్ ఆఫ్ హానర్ను.. ఫ్రాన్స్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ అందించారు. ఈ గౌరవాన్ని అందించినందుకు గాను ప్రెసిడెంట్ మాక్రాన్కి భారత ప్రజల తరపున ప్రధాని ధన్యవాదాలు తెలిపారు' అని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది లెజియన్ ఆఫ్ ఆనర్‌ను గతంలో కొందరు ప్రముఖ నాయకులు, ప్రసిద్ధ వ్యక్తులకు అందుకున్నారు.

## చెత్త పాలన వచ్చాకే.. చెత్త పన్ను

(మొదటిపేజీ తరువాయి)

పార్టీ వదిలి వెళ్లారు. సీటు ఇవ్వకపోయినా రామచంద్రరావు పార్టీ కోసమే ఉన్నారు. గుణం లేని వాడే కులం గొడుగు పడతారని జాషువా ఆనాడే చెప్పారు. క్షమాపణలతో తణుకు సభ ప్రారంభిస్తున్నా. తణుకులో పుట్టిన దేవరకొండ బాలగంగాధర తిలక్ నాకు ప్రేరణ. తిలక్ రాసిన 'అమృతం కురిసిన రాత్రి' నవల నాకు ఎంతో ఇష్టం. జనసేన ఆవిర్భావ సభలో నా తొలి పలుకులు తిలక్ కవిత్వమే. 'జగన్ను.. జగ్గూభాయ్ అంటున్నానని వైసీపీ నేతలు తెగ బాధపడుతున్నారు. నన్ను ఏదైనా అనొచ్చు గానీ.. నేను అనకూడదా? మమ్మల్ని బానిసలుగా చూస్తే ఊరుకుంటామా? జగన్ నుంచి జగ్గూభాయ్ వరకు వచ్చాం. ఇంకా ఎక్కువ మాట్లాడితే జగ్గూ అంటాం. వైసీపీ నేతలు నోరు జారితే నేనేం అంటానో నాకే తెలీదు. మీ ఇంటికి మా ఇల్లు ఎంత దూరమో.. మా ఇంటికి మీ ఇల్లు కూడా అంతే దూరం. జగన్ నిన్ను జగ్గూభాయ్ అని ఎందుకు అంటున్నానో అర్థమైందా? డిజిటల్ దొంగలా తయారయ్యావు. ప్రజల డబ్బును దోచేస్తున్నావు. జగన్ పథకాలన్నీ 70:30 పథకాలే. జగన్ దోపిడీని కాగ్ సవివరంగా బయటపెట్టింది. శివశివాని స్కూల్లో పేపర్లు ఎత్తుకొచ్చిన నీకు మర్యాద ఎలా తెలుస్తుంది? జగన్కు అబద్ధాలాడి సమర్థించుకునే రోగం ఉంది. తాను దోచేసిన డబ్బు గురించి ఎప్పుడూ చెప్పరు. జగన్ కొంపలంటిస్తారు.. పవన్ గుండెలంటిస్తారు. జగన్ చెత్త పాలన వచ్చాకే చెత్తపన్ను వచ్చింది. ఇంటి పన్ను రూ.650 పెంచావు. డంపింగ్ యార్డు కూడా కట్టకుండా చెత్తపన్ను వేస్తావా? తణుకుకు ఒక డంపింగ్యార్డు కూడా సరిగా లేదు. రాజకీయ అవినీతిపై జనసేన పోరాటం చేస్తోంది. రాజకీయ అవినీతి మనం ఆపాలి. రూ.60 మద్యాన్ని రూ.160కి పెంచారు. జగన్.. నీ పాలన ఏమాత్రం ఆమోదయోగ్యంగా లేదు. ఇసుక ధరను రూ.10వేల నుంచి రూ.40వేలకు పెంచేశారు. రూ. వేల కోట్లు రుణాలు తీసుకుని బడ్జెట్ లెక్కల్లో చెప్పలేదు. పోలవరం పూర్తి చేయలేరు.. కనీసం కాలువల పూడిక కూడా తీయించలేరా? జగన్ హయాంలో 219 ఆలయాలపై దుర్ఘటనలు జరిగాయి. విగ్రహాల ధ్వంసం కేసులో దోషులను ఇప్పటి వరకు పట్టుకోలేదు. అన్నవరంలో పురోహితులను వేలం పెట్టారు. పురోహితులను వేలం పెట్టడం రాజ్యాంగ విరుద్ధమని తెలుసా? వేలం వేయడానికి రాజ్యాంగ పరమైన హక్కు ఉందా? హిందూ ధర్మానికేనా? ఇతర మతాలకు అలాగే చేస్తారా? అన్ని మతాలకు సమదూరంలో ఉండాలని రాజ్యాంగం చెబుతోంది అని పవన్ వ్యాఖ్యానించారు. విప్లవకారుడికి భయం ఉండదు.. ప్రాణాలపై ఆశ ఉండదు. ఎంత మంది జగన్లు వచ్చినా ఎదుర్కొనేందుకే జనసేన పెట్టాం. మద్యం మత్తులో 52వేల మంది మహిళలపై నేరాలు జరిగినట్టు పార్లమెంట్లో చెప్పారు. 52వేల మంది మహిళలపై నేరాలకు జగన్ బాధ్యత తీసుకోవాలి. మద్యం పేరుతో చెత్త బ్రాండ్లు తీసుకువచ్చారు. రాష్ట్రంలో 3లక్షల బెల్ట్ షాపులు తీసుకొచ్చారు. ఓట్లు కొనేందుకు రూ.30వేల కోట్లు దోచి పక్కన పెట్టారు. జగన్ పాలనలో 3,372 మంది మహిళలపై అత్యాచారాలు జరిగాయి. మహిళలపై అత్యాచారాలు జరుగుతుంటే మహిళా మంత్రులు ఏం చేస్తున్నారు. పాక్ నుంచి వచ్చిన రూ.72వేల కోట్ల హెరాయిన్ బాంద్రా పోర్టులో దొరికింది. ఆ చిరునామా విజయవాడలో ఉంది. ఏపీ నుంచి అత్యధికంగా గంజాయి స్మగ్లింగ్ జరుగుతోందని తేలింది. బిహార్లో నేరాలు తగ్గి ఆంధ్రాలో పెంచేలా చేశారు. క్రిమినల్స్ రాజ్యాలు ఏలితే నేరాలు పెరగక అభివృద్ధి ఉంటుందా?'' అని పవన్ విమర్శించారు.

## దేశంలో 10లక్షల ఉద్యోగ ఖాళీలు

కడప, జూలై 14 (మనం న్యూస్) : నిరుద్యోగ యువతకు ద్రోహం చేయడంలో కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వాలు దొందు దొందేనని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా దాదాపు 10 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయకుండా మోడీ ప్రభుత్వం నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నదని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 2.50 లక్షల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు చెప్పారు. వైసీపీ ప్రభుత్వం కూడ భర్తీ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నట్లు చెప్పారు. జగన్ ప్రభుత్వం పారిశ్రామిక వ్యతిరేక చర్యల వల్ల ప్రయివేటు రంగంలో ఉద్యోగాలు రావడం లేదని తెలిపారు. నిధులు లేని కారణంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ కార్పొరేషన్లు స్వయం ఉపాధి పథకాలను అమలు చేయడం లేదన్నారు. ఖాళీగా ఉన్న 10 వేల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను కూడ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో భర్తీ చేయాలని కోరారు. ప్రయివేటు రంగంలో ఉపాధి ఉద్యోగాలు పెంచాలని కోరారు. స్వయం ఉపాధి పథకాలు కూడ ఎక్కువగా పెంచాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల పదవీకాలం గరిష్ట పరిమితి 62 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలకు తగ్గించాలని కోరారు.

# చంద్రయాన్-3 సక్సెస్

(మొదటిపేజీ తరువాయి)

దాదాపు ఒక నెల పడు తుందని అంచనా వేస్తున్నారు. చంద్రుడి దక్షిణ ధ్రువాన్ని ఆవి ష్కరించడమే బాహుబలి రాకెట్ లక్ష్యంగా దూసుకుపోతుంది. చంద్రయాన్3 సుమారు 3,84,000 కి.మీ ప్రయాణించనుంది. ఆగస్ట్ 23 లేదా 24న చంద్రునిపై సాఫ్ట్ ల్యాండింగ్ కానుంది. చంద్రయాన్ చంద్రుడి ఉపరితలంపై పరిశోధనలు చేయనుంది. ఇస్రో సత్తాకు ఇది నిదర్శనంగా నిలుస్తుందని ఇస్రో ఛైర్మన్ పేర్కొన్నారు. చంద్రయాన్3 మిషన్ కోసం పనిచేస్తున్న శావేత్తలకు ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ అభినందనలు తెలిపారు. చంద్రయాన్ ప్రయోగంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ తదితరులు అభినందనలు తెలిపారు. భారత శావేత్తలను అభినందించారు.

### ఇస్రో బృందానికి సీఎం జగన్ అభినందనలు

ప్రతిష్టాత్మక చంద్రయాన్-3 మిషన్ను చంద్రుని దక్షిణ ధ్రువంపైకి విజయవంతంగా పంపించిన ఇస్రో బృందాన్ని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అభినందించారు. శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) రెండో ప్రయోగవేదిక నుంచి శుక్రవారం మధ్యాహ్నం 2.35 గంటలకు ఇస్రో బాహుబలి రాకెట్గా పేరొందిన ఎల్‌వీఎం3-ఎం4 ఉపగ్రహ వాహక నౌక ద్వారా ఈ ప్రయోగం జరిగింది. గ్లోబల్ మ్యాప్‌లో గర్వించదగిన స్థానాన్ని గెలుచుకుని కక్ష్యలో అంతరిక్ష నైపుణ్యంతో ముందుకు నడిపించే చంద్రయాన్ యాత్ర సాఫీగా,విజయవంతమైన ల్యాండింగ్ జరగాలని సీఎం వైయస్ జగన్ ఆకాంక్షించారు.

### శావేత్తలకు సీఎం కేసీఆర్ అభినందనలు

శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి నిర్వహించిన చంద్రయాన్3 ప్రయోగం విజయవంతమైంది. చంద్రయాన్3ని ఇస్రో విజయవంతంగా అంతరిక్ష కక్ష్యలోకి ప్రవేశపెట్టడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్, శావేత్తలు, ఇతర సాంకేతిక సిబ్బందిని అభినందిస్తూ ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. చంద్రయాన్ 3 విజయవంతం కావడం ద్వారా భారత అంతరిక్ష పరిశోధన రంగం.. కీలక మైలురాయిని దాటిందని సీఎం అన్నారు.

### ఇస్రోను అభినందించిన పురందేశ్వరి

ఇస్రోకు ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అభినందనలు తెలిపారు. ఇస్రో చంద్రయాన్3 ప్రయోగం విజయవంతం కావడం భారతీయులందరికీ గర్వ కారణమని, అంతరిక్ష చరిత్రలో భారత పతాకం మరోసారి రెపరెపలాడిందని ఆమె అన్నారు. ఇస్రో చేపట్టిన చంద్రయాన్3 ప్రయోగం విజయవంతం వెనుక కృషి చేసిన శా వేత్తలకు అభినందనలు తెలియజేశారు. ఇస్రో కృషి విశ్వవ్యాప్తం అయిందని, భారతీయులుగా మనందరికీ గర్వకారణమైన ఈ అద్భుత క్షణాన ఇస్రోతో పాటు వారికి అండగా నిలిచిన అందరినీ దగ్గుబాటి పురందేశ్వరి అభినందించారు.

## ఇండియా కలలను నిజం చేయాలి : ప్రధాని

న్యూఢిల్లీ, జూలై 14 : చంద్రయాన్ 3 ప్రయోగం విజయవంతం అయిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఇస్రోకి అభినందనలు తెలిపారు. భారత అంతరిక్ష సంస్థ (ఇస్రో) ఇండియా కలల్ని నిజం చేస్తూ చంద్రయాన్- 3ని విజయవంతంగా ప్రయోగించాలని ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షించారు. భారత దేశ అంతరిక్ష చరిత్రలో కొత్త అధ్యాయం మొదలైందని ప్రశంసించారు. చంద్రయాన్ 3 ప్రతి భారతీయుడి కలల్ని, ఆకాంక్షల్ని మోసుకెళ్లిందని అన్నారు. ఇది మన శావేత్తల పట్టుదలకి, నిబద్ధతకి నిదర్శనం అని కొనియాడారు. 'భారత దేశ అంతరిక్ష చరిత్రలో చంద్రయాన్ 3 కొత్త అధ్యాయాన్ని లిఖించింది. దేశంలోని ప్రతి పౌరుడి ఆకాంక్షల్ని, కలల్ని ఇది నింగిలోకి మోసుకెళ్లింది. మన శావేత్తల నిబద్ధతకు ఈ ప్రయోగమే నిదర్శనం. వాళ్ల ఆత్మవిశ్వాసానికి, పట్టుదలకి సెల్యూట్' అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఈ ప్రయోగంపై స్పందించారు. చంద్రయాన్ 3ని ప్రయోగాన్ని విజయవంతం చేసినందుకు ఇస్రో శావేత్తలకు అభినందనలు తెలిపారు.

# డ్రోన్ల ద్వారా రైతులకు మేలు

(మొదటిపేజీ తరువాయి)

డ్రోన్ టెక్నాలజీని వాడుకునేందుకు ప్రయత్నిస్తున్నామని అధికారులు చెప్పగా.. మిగతా పంటల విషయంలో కూడా ఈ తరహా ప్రయోజనాలు డ్రోన్ టెక్నాలజీ ద్వారా వచ్చే పరిస్థితి ఉండాలని సీఎం పేర్కొన్నారు. బహుళ ప్రయోజనకారిగా డ్రోన్లను వినియోగించుకోవడంవల్ల వ్యవసాయ రంగానికి, రైతులకు మరింత మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వం వచ్చాక ఏర్పాటు చేసిన అగ్రిల్యాబ్లు ద్వారా 2.2 లక్షల శాంపిళ్లను సేకరించి రైతులకు ఫలితాలు అందిస్తున్నామని అధికారులు తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులు ఇవ్వడంపై ప్రత్యేక దృష్టిపెట్టామని చెప్పారు. అయితే కౌలు రైతులకుకి రైతు భరోసా అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు. వైఎస్సార్ ఉచిత పంటల బీమా దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటివరకూ రూ. 7802.5 కోట్లు 54.48 లక్షల మందికి పరిహారంగా అందించామని అధికారులు తెలిపారు. రబీ సీజన్కు సంబంధించి పంట బీమా పరిహారాన్ని అక్టోబరులో ఇచ్చేందుకు అన్ని రకాలుగా సిద్ధం అవుతున్నామన్నారు అధికారులు. 10వేల ఆర్బీకేల్లో 10వేల డ్రోన్లు తీసుకు వచ్చి వాటితో వ్యవసాయరంగంలో మార్పులు తీసుకురావాలని సీఎం అన్నారు. ముందస్తుగా 2వేల డ్రోన్లు తీసుకు వస్తున్నామన్న అధికారులు. డ్రోన్ టెక్నాలజీలో 222 రైతులకు శిక్షణ ఇచ్చి.. పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నామన్న అధికారులు. డ్రోన్ల విషయంలో భద్రత, సమర్థవంతమైన నిర్వహణ, సర్వీసు తదితర అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నామన్న అధికారులు. డ్రోన్ ఖరీదైనది కాబట్టి భద్రత, రక్షణ విషయంలో అన్నిరకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామన్న అధికారులు. డీజీసీఏ సర్టిఫికేషన్‌ను పాటిస్తున్నామన్న అధికారులు. అన్నిరకాల భద్రతా ప్రమాణాలు పాటించేలా, ఎదురుగా వచ్చే వస్తువును ఢీకొట్టకుండా నిలువరించే వ్యవస్థ ఉండేలా, నిర్దేశించిన మార్గంలోనే ఎగరవేసేలా, ఒకవేళ ఇంధన సమస్య వస్తే వెంటనే ఆటో పద్ధతిలో ల్యాంచింగ్ ప్యాడ్‌కు చేరుకునేలా ఈ డ్రోన్లు ఉంటాయన్న అధికారులు. సాగులో శిక్షణ కార్యక్రమాలపై మరిన్ని వీడియోలు రూపొందించి ఆర్బీకే ఛానెల్ ద్వారా మరింతగా రైతులకు చేరువ చేయాలన్న సీఎం. రైతుల పంటలకు ఎంఎస్‌పి ధీమా, సీఎం ఆదేశాలతో చట్టానికి రూపకల్పన. ప్రైవేటు వ్యక్తులు, సంస్థలు, కంపెనీలు రైతుల దగ్గరనుంచి కొనుగోలు చేసేటప్పుడు కచ్చితంగా ఎంఎస్పీ ధరలు ఇవ్వాల్సిందే. సీఎం ఆదేశాలమేరకు దీనికి సంబంధించి ఏపీ ఎంఎస్పీ యాక్ట్-2023ని తీసుకురానున్న ప్రభుత్వం. ఆక్వా రైతులకు, డెయిరీ రైతులకు ఈ చట్టం ద్వారా వారి ఉత్పత్తులకు రక్షణ కల్పించే అవకాశం. దీనికి సంబంధించి చట్ట రూపకల్పన జరుగుతోందని తెలిపిన అధికారులు. గడచిన నాలుగేళ్లలో వ్యవసాయ పంటల నుంచి 4.34 లక్షల ఎకరాల్లో ఉద్యానవన పంటలవైపు మళ్లింపు. రెగ్యులర్ మార్కెట్‌కే కాకుండా ఫుడ్ ప్రాసెసింగ్‌కు అనుకూలమైన వంగడాలను ఉద్యానవన పంటల్లో ప్రోత్సహించాలని అధికారులకు సీఎం ఆదేశం. గోడౌన్లు, కలెక్షన్ సెంటర్లు, కోల్ రూమ్స్ నిర్మాణాన్ని పూర్తి చేయడం పై దృష్టి పెట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు.

ఈ సమావేశంలో వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఏపీ అగ్రిమిషన్ వైస్ చైర్మన్ ఎం.వీ.యస్ నాగిరెడ్డి, వ్యవసాయశాఖ సలహాదారు ఐ తిరుపాల్ రెడ్డి, సీఎస్ డాక్టర్ కె.ఎస్ జవహర్ రెడ్డి, వ్యవసాయశాఖ స్పెషల్ సీఎస్ గోపాలకృష్ణ ద్వివేది, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి, వ్యవసాయశాఖ స్పెషల్ కమిషనర్ సి.హరికిరణ్, హార్టికల్చర్ కమిషనర్ ఎస్.ఎస్ శ్రీధర్, ఏపీ మార్క్‌ఫెడ్ ఎండీ రాహుల్ పాండే, ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ వీసీ అండ్ ఎండీ జి.శేఖర్‌బాబు, ఆర్థికశాఖ కార్యదర్శి కె.వి.వి సత్యనారాయణ, ఏపీడీడీసీఎఫ్ ఎండీ అహ్మద్ బాబు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వివేకా హత్య కేసులో జగన్‌దే కీలక పాత్ర

(మొదటిపేజీ తరువాయి)

అందరి సంగతి తేలుస్తామన్నారు. 40 ఏళ్లుగా మా కుటుంబం అసత్య ఆరోపణలు భరిస్తూనే ఉంది. టిడిపి హయాంలో రూ.6 లక్షల కోట్లు అప్పు అని పుస్తకం రాశారు. 6 పైసల అవినీతిని కూడా వైసిపి నిరూపించలేకపోయింది. సీఐడీ.. సీఎం ఇన్వెస్టిగేషన్ డిపార్ట్‌మెంట్‌గా మారిపోయింది. దేవాన్ష్ పుట్టినప్పటి నుంచి తిరుమల తిరుపతి దే వస్థాన అన్నదానానికి రూ.2 కోట్లు విరాళంగా ఇచ్చాం. మాపై పింక్ డైమండ్ దొంగతనం ఆరోపణలు చేసి పారిపోయారు. నాపై ఆరోపణలకు సవాల్ విసిరినా.. నిరూపించలేకపోయారు. ఎమ్మెల్యేల అవినీతిపై నేను చేసే ఆరోపణలపై విచారణ చేయించగలరా. నా రాజకీయ ఎదుగుదల చూసి ఓర్వలేకే అసత్య ఆరోపణలు చేస్తున్నారు. అసత్య ఆరోపణలకు చెక్‌పెట్టాలనే పరువునష్టం దావాలు వేస్తున్నా. పోతుల సునీతపై రూ.50కోట్లకు పరువునష్టం దావా వేశానని లోకేశ్ వివరించారు. నాపై తప్పుడు ప్రచారం చేసే ఎవ్వరినీ వదిలిపెట్టను' అంటూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ హెచ్చరించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... 2012 నుంచి తన రాజకీయ ఎదుగుదలను లక్ష్యంగా చేసుకుని అసత్య ఆరోపణలు చేస్తూనే ఉన్నారని మండిపడ్డారు. అసత్య ఆరోపణలకు ఇక చెక్ పెట్టాలనే పరువునష్టం దావాలు వేస్తున్నట్లు తెలిపారు. చేసిన అసత్య ఆరోపణలు వెనక్కి తీసుకోమని హెచ్చరించినా పోతుల సునీత వినలేదు కాబట్టే రూ.50 కోట్లకు పరువునష్టం దావా వేశానన్నారు. తోబుట్టువులు లేని తనకు, మా పిన్నమ్మ కూతుళ్లనే సొంత సోదరీమణులుగా చూసుకున్నానన్నారు. అలాంటి తనపై గుర్రంపాటి దేవేందర్‌రెడ్డి తప్పులు పోస్టు పెట్టినందుకు రూ.50కోట్లకు పరువు నష్టం దావా వేశానన్నారు. ఏనాడూ తప్పు చేయలేదు కాబట్టే తమపై చేసిన ఆరోపణల్ని ఒక్కటీ నిరూపించలేకపోయారన్నారు. జగన్ రెడ్డిపై తాము ఆధారాలతో ఆరోపణలు చేశాం కాబట్టే జైలుకెళ్లటంతో పాటు అక్రమ ఆస్తుల జప్తు జరిగిందని టీడీపీ నేత తెలిపారు. మాజీ మంత్రి వివేకా హత్యపై నరాసుర రక్త చరిత్రంటూ అసత్యాలు రాస్తే... సీబీఐ చార్జ్‌షీట్ లో ఇప్పుడెవ్వరు ఉన్నారో అందరికీ తెలుసన్నారు. వివేకా హత్యలో జగన్ రెడ్డి పాత్రపైనా సీబీఐ విచారణ జరగాలని డిమాండ్ చేశారు. పాదయాత్రలో వైసీపీ ఎమ్మెల్యేలపై తాను చేస్తున్న ఆరోపణలకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. అధికారంలోకి రాగానే సిట్ వేసి అందరి సంగతి తేలుస్తామన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి నాడు కాంగ్రెస్, నేటి వైసీపీ తమపై వ్యక్తిగత విమర్శలు సాగిస్తూనే ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 40 ఏళ్ల నుంచి తమ కుటుంబం ఈ అసత్య ఆరోపణల్ని భరిస్తూనే ఉందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రూ.6 లక్షల కోట్ల అవినీతి జరిగిందని పుస్తకం కూడా ముద్రించిన వైసీపీ ఆరు పైసల అవినీతి కూడా నిరూపించలేకపోయారని నారా లోకేశ్ వ్యాఖ్యలు చేశారు.

## మహిళల్లో పొదుపు శక్తిని పెంచాం

(మొదటిపేజీ తరువాయి)

రథయాత్ర కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. అమ్మకు వందనం కార్యక్రమం ద్వారా ఎంతమంది పిల్లలున్నా ఒక్కొక్కరికి రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. దేశంలో మొదటిసారి దీపం పథకం కింద మహిళలకు గ్యాస్ కనెక్షన్లు ఇచ్చిన ఘనత తమదని అన్నారు. మహిళల రక్షణ కోసం అనేక పథకాలు తీసుకొచ్చామని తెలిపారు. నాలుగేళ్లుగా ఉన్మాది పాలన సాగుతోందని విమర్శించారు. ఆడబిడ్డలు ఎవరికి రక్షణ లేదన్నారు. ఏ సైకో వస్తాడో ఏం చేస్తాడో తెలియని పరిస్థితి అని అన్నారు. టీడీపీ ఉంటే ఆడబిడ్డల పట్ల కన్నెత్తి చూడలేని పరిస్థితి ఉండేదని తెలిపారు. ఇంట్లో పడుకున్నా కంటి నిండా నిద్రపోలేని పరిస్థితి ఉందన్నారు. ఎప్పుడు ఎవరు వచ్చి యాసిడ్ పోస్తారో తెలియదని.. రేపల్లెలో దారుణం జరిగితే దద్దమ్మ సీఎం ఎందుకు వెళ్ళలేదని ఆయన ప్రశ్నించారు. సీఎం కుటుంబ సభ్యులకు ఏదైనా జరిగితే స్పందించారా అని నిలదీశారు. నాయకుడు సక్రమంగా ఉంటే ప్రజల ప్రాణాలకు రక్షణ ఉంటుందన్నారు. నాలుగేళ్లలో 52 వేల 587 దాడులు, అఘాయిత్యాలు జరిగాయని తెలిపారు. 22 వేల 278 మంది మహిళలు కనిపించకుండా పోయారన్నారు. 3372 మందిపై అత్యాచారాలు జరిగాయన్నారు. 41మంది మహిళలపై సామూహిక అత్యాచారాలు జరిగాయని తెలిపారు. ఆడబిడ్డల సంబంధాల గురించి వాలంటీర్లకు ఏం సంబంధమని ప్రశ్నించారు. చెప్పుతో కొట్టేవాడు లేక ఇలాంటి ప్రశ్నలు అడుగుతున్నారున్నారు. కరెంట్ బిల్లులా?ఇంటి బాడుగా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇష్టానుసారం కరెంట్ బిల్లులు పెంచేశారన్నారు. ఇసుక పక్క రాష్ట్రాలకు తరలిపోతుందన్నారు. ఎమ్మెల్యేలు గడప గడపకూ వచ్చే పరిస్థితి లేదని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్ర మానికి రాష్ట్రవ్యాప్తంగా మహిళా నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీ టీడీపీ అధ్యక్షులు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ... రాష్ట్రంలో మహిళలకు గుర్తింపు రావడానికి కారణం తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఐదేళ్లలో తప్పుడు మాటలు చెప్పి అందరినీ నమ్మించార ని మండిపడారు. ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా జగన్ నెరవేర్చలేదన్నారు. మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి మాట మార్చారని విమర్శించారు. జగన్ బటన్ నొక్కినా డబ్బులు పడటం లేదన్నారు. జగన్ ఫేక్ ముఖ్యమంత్రి అని... అబద్దాల కోరు అని వ్యాఖ్యలు చేశారు. 50 రోజుల పాటు మహా శక్తి పథకాలపై ప్రచారం ఉంటుందని... 160 సీట్లతో చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని అచ్చెన్నాయుడు ధీమా వ్యక్తం చేశారు. తెలుగు మహిళ అధ్యక్షురాలు వంగలపూడి అనిత మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ వల్లే మహిళలకు ఆస్తిలో వాటా హక్కు వచ్చిందన్నారు. సంక్షేమానికి కాపీ రైట్ తెలుగుదేశం పార్టీది అని అన్నారు. సైకో పాలనలో ఎంతోమంది మహిళలు దగా పడ్డారని విమర్శించారు. మహిళలకు ప్రకటించిన పథకాలతో 7 వేల గ్రామాల్లో ప్రచారం చేస్తామన్నారు. 20 లక్షల మంది మహిళలను కలుసుకునేలా మహా శక్తి రథయాత్ర జరుగుతుందని తెలిపారు. భారతీ రెడ్డి, షర్మిలతో పాటు వైసీపీ మంత్రులకు ఆస్తిలో సమాన హక్కు కలిగింది తెలుగుదేశం పార్టీ వల్లే అని అనిత చెప్పుకొచ్చారు.

## ఉద్యోగాల కల్పనలో కాగ్నవి ఖ్యాతి

(మొదటిపేజీ తరువాయి)

సంయుక్తంగా జాబ్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకుని రానున్నారు. చెన్నైలో జరిగిన కార్యక్రమంలో కాగ్నవి జాబ్ పోర్టల్‌ను ఈనెల 22వ తేదీన అందుబాటులోకి తీసుకుని రానున్నట్లు ప్రకటించారు. రిక్రూట్ మెంట్ విధానాన్ని సరళీకృతం చేయనున్నట్లు తెలిపారు. ఈ పోర్టల్ ద్వారా ఉద్యోగాలను కోరుకునే వారు నేరుగా కంపెనీలతో సంప్రదించేలా పోర్టల్‌ను రూపొందించినట్లు కాగ్నవి ఇండియా లిమిటెడ్ ఎండీ అండ్ సీటీఓ వరుణ్ మోద్గిల్ తెలిపారు. పోర్టల్ ప్రాముఖ్యతను వివరిస్తూ కాగ్నవి జాబ్ పోర్టల్ అరుదైన అవకాశాలను కల్పించడానికి, భారతీయ మార్కెట్టులోని సవాళ్లను ఎదుర్కొనడానికి అనువుగా ఉంటుందని తెలిపారు. ఇంకా ప్రభుత్వ అధీనంలోని ఆత్మనిర్భర్ భారత్, మేక్ ఇన్ ఇండియా లాంటి శాఖల్లోనూ అవకాశాలు పొందవచ్చునని తెలిపారు. వ్యాపారవేత్తల డిమాండు మేరకు అవకాశాలు కల్పించగలమని అన్నారు. దేశంలో 9,000,000మంది ఫ్రెషర్లు వస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఎం గ్రూప్ ప్రెసిడెంట్ డాక్టర్ పి. సత్యనారాయణ, కాగ్నవి ఎండీ మిత్సుతక సెకినో తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కమిషన్‌ను పవన్ గౌరవించడం లేదు

(మొదటిపేజీ తరువాయి)

సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ మాట్లాడుతూ.. ప్రతి శుక్రవారం మహిళా ఆత్మగౌరవ దినం జరుపుకుందామని తెలిపారు. మహిళలను కించపరిచేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని, మహిళలను గౌరవించలేని సమాజం అభివృద్ధి సాధించలేదని అన్నారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, ప్రతి పథకాన్ని మహిళల పేరు మీదనే అమలు చేస్తున్నారన్నారు. మహిళల రక్షణకు ప్రభుత్వం దిశా యాప్ తీసుకవచ్చిందని తెలిపారు. పవన్‌కు మహిళా కమిషన్‌ను గౌరవించడంలేదని వాసిరెడ్డి పద్మ మండిపడ్డారు. మహిళా కమిషన్ నోటీసులను ఆయన లైట్ తీసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ వాలంటీర్లపై దారుణమైన ఆరోపణలు చేశారు కనుకే ఆధారాలు చూపమన్నామని, వితంతువులు, ఒంటరి మహిళల వివరాలను సంఘ విద్రోహ శక్తులకు వాలంటీర్లు ఇస్తున్నారన్న ఆరోపణలు ఖండిస్తున్నామన్నారు. ఒకరిద్దరు తప్పు చేస్తే వ్యవస్థను రద్దు చేయాలా అని ప్రశ్నించారు. తప్పు చేసిన వారిపై కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని చెప్పారు. తమ పైనా జనసేన కార్యకర్తలు ట్రోల్ చేస్తున్నారని, మరి మీ పార్టీని రద్దు చేస్తారా అని ప్రశ్నించారు. ఇందుకు పవన్ కళ్యాణ్ బాధ్యులు అంటే ఒప్పుకుంటారా అని నిలదీశారు.

## ఆకస్మిక వరదలతో అతలాకుతలం

న్యూఢిల్లీ, జూలై 14 (మనం న్యూస్): దేశవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా ఉత్తర భారతంపై వరుణుడు బీభత్సం సృష్టిస్తున్నాడు. ఢిల్లీ సహా హర్యానా, హిమాచల్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్ముకశ్మీర్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్‌లో కుండపోతగా వర్షాలు కురుస్తున్నాయి. భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవిస్తోంది. భారీ వర్షాలు, వరద సంబంధిత ఘటనల్లో ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 145 మందికి పైగా మరణించారు. ఇందులో అత్యధికంగా హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోనే 91 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇక ఉత్తరప్రదేశ్ లో 14 మంది, హర్యానాలో 16, పంజాబ్‌లో 11, ఉత్తరాఖండ్ లో 16 మంది మృతి చెందారు. కొండ ప్రాంతమైన హిమాచల్ ప్రదేశ్‌లో దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. భారీ వర్షాల కారణంగా కొండ చరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలతో ఆ రాష్ట్రం అతలాకుతలమైంది. రోడ్లన్నీ దెబ్బతిన్నాయి. పలు వంతెనలు కొట్టుకుపోయాయి. ఉత్తరప్రదేశ్‌లో భారీ వర్షాలకు నదులు పొంగి పొర్లుతున్నాయి. లఖింపూర్ ఖేరీ జిల్లాలోని శారదా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ నది ఒడ్డున ఉన్న పలు గ్రామాలు ముంపునకు గురయ్యాయి. కర్ధాహియా మన్‌పూర్ గ్రామంలోని ఓ ప్రభుత్వ పాఠశాల నదిలో కొట్టుకుపోయింది. ఆ సమయంలో పాఠశాలలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. కాగా, వరద ఉధృతి కారణంగా వారం రోజుల్లోనే దాదాపు డజనుకు పైగా ఇళ్లు, గుడిసెలు కొట్టుకుపోయినట్లు గ్రామస్థులు తెలిపారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. జులై 13 నుంచి 17 వరకు ఆ రాష్ట్రం అంతటా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. జులై 19 వరకూ ఆ రాష్ట్రంలో తడి వాతావరణం ఉండే అవకాశం ఉందని అంచనా వేసింది. ఇప్పటి వరకూ 636 ఇళ్లు పూర్తిగా ధ్వంసమ య్యాయి. మరో 1,128 పాక్షికంగా దెబ్బతిన్నాయి. మొత్తంగా 1,110 రోడ్లు బ్లాక్ అయ్యాయని ఆ రాష్ట్ర ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్ తెలిపింది. వర్షాలు, వరదల కారణంగా దాదాపు రూ.4,000 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

## బదిలీ ఉపాధ్యాయులకు సత్కారం



బి.ఎన్.కండిగ., జూలై 14, మనం న్యూస్: బి. ఎన్ కండిగ మండలం కలివేటు ఉన్నత పాఠశాలలో ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీల్లో భాగంగా కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ పలు పాఠశాలలకు బదిలీకాబడిన ఉపాధ్యాయులకు పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు రూపేష్ కుమార్ అధ్యక్షతన ఉపాధ్యాయులు శుక్రవారం ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పూర్వపు పాఠశాల ప్రధానోపా ధ్యాయులు రమణయ్య మాట్లాడుతూ కల్లివెట్టు పాఠశాల అభివృద్ధిలో ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని,అందరి సహకారంతో విద్యాభివృద్ధికి 6 సంవత్సరాలు పాటు పని చేయడం జరిగింద న్నారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రధానోపాధ్యా యులుగా రమణయ్య సార్ తమతో కలిసిపోయి విద్యార్థుల ఉన్నతికి దోహదపడేలా బోధన చేయించాలన్నారు. తదనంతరం బదిలీ కాబడిన ప్రధానోపాధ్యాయులు రమణయ్య, ఉపాధ్యాయులు వాణి, మోహన్ బాబు, రామక్క, స్వామి దాసు తదితరులను శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ మునెయ్య, ఉపాధ్యాయలు యువశ్రీ మురళి, సురేష్ బాబు, నాదెండ్ల మురళి, ఒబ్బుదేవి ప్రసాద్, వేణుగోపాల్, దేవేంద్ర, దాసు, లక్ష్మయ్య, జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చినాయుడు కండ్రిగలో భూ సమస్యలు పరిష్కరించండి



బి ,ఎన్ .కండ్రిగ, జూలై 14, మనం న్యూస్: బుచ్చినాయుడు కండ్రిగ కండ్రిగ మండలంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కత్తి రవి మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య మాట్లాడుతూ వ్యవసాయ భూమిక పట్టాలు ఇవ్వాలి విఎస్ పురం కాటూరు కారణమెట్ట గాజులు పెళ్లూరు కొత్తపాలెం ఎల్ ఏ కి భూములు తీసుకున్న ప్రభుత్వం కొన్ని భూములు పెండింగ్లో ఉన్నాయి ప్రభుత్వ భూములు అనార్హు చేతుల్లో ఉన్నాయి ప్రజా సమస్యలను గుర్తించి ఫల దాపాలుగా ప్రభుత్వ అధికారులు దృష్టికి తీసుకెళ్లిన పేద ప్రజల మీద నిర్లక్ష్యం వహిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా ప్రజల పక్షాన అదృష్ట సారించి మండలంలో పేద ప్రజలకు న్యాయం కోనేరు రంగారావు సిఫారసు అమలు చేయాలి మండలంలో అసైన్మెంట్ కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రజలను రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శ్రీనివాసులు సిద్దయ్య రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పాత వస్తువులు బహిరంగ వేలం



రామకుప్పం, జూలై 14, మనం న్యూస్ : రామకుప్పం మండల కేంద్రంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో నిరూపయేగంగా ఉన్న పాత వస్తువులను ఈ నెల 21 తేదీన బహిరంగ వేలం వేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శుక్రవారం ప్రకటనద్వారా తెలియజేశారు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో నిరూపయేగంగా ఉన్న పాత ఇనుము ప్లాస్టిక్ విరిగిపోయిన చెక్క కుర్చీలు డెస్క్ లు మంచాలు కిటికీలు ఊచలు తలుపులు మరియు పనికి రాని ఇతర వస్తువులను బహిరంగ వేలం వేయనున్నట్లు తెలిపారు ఈ నెల 21 తేదీన గురుకులపాఠశాల ఆవరణంలో జిల్లా సమన్వయ కర్త ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపాల్ సమక్షంలో బహిరంగ వేలం వేయనున్నట్లు తెలియజేశారు ఆసక్తిగల కొనుగోలు దార్లు 19 తేదీలోపు ప్రిన్సిపాల్ ఏ. పి. ఎస్.డబ్ల్యూ ఆర్.స్కూల్ రామకుప్పం, పేరుపై 10 వేలు స్టేట్ బ్యాంక్‌లో డి.డి. రూపంతో కట్టిన దరావత్తు సొమ్మును పాఠశాల కార్యాలయంలో అందజేయాలని తెలియజేశారు

## పవన్ కళ్యాణ్ వాలంటీర్లకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

బంగారుపాలెం, జూలై 14, మనం న్యూస్: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వాలం టీర్ల పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని వాలంటీర్లకు బహిరంగ క్షమా పణ చెప్పాలని బంగారుపాళ్యం మండలం సంక్రాంతిపల్లి, చీకూరిపల్లి గ్రామాల వాలంటీర్లు మండల కేంద్రం బంగారుపాళ్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు పవన్ కళ్యాణ్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బంగారుపాళ్యం మార్కెట్ యార్డ్ నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ చేపట్టారు అనంతరం వాలంటీర్లు అందరూ కలిసి బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్లో సీఐ నాగరాజ రావుకు పవన్ కళ్యాణ్‌పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వాలింటర్‌లు మాట్లాడుతూ దేశంలోని ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో వాలంటరీ వ్యవస్థ ప్రజలకు సేవలు అందిస్తూ ఉంటే పవన్ కళ్యాణ్ ఇష్టానుసారంగా నోటికి వచ్చినట్లు తమపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన అన్ని పథకాలను ప్రజలకు చేరవేస్తూ ప్రభుత్వాన్ని ముందుకు నడుపుతున్న ఘనత వాలంటీర్లు దేనని గుర్తు చేశారు.. వెంటనే పవన్ కళ్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో తగిన పరిణామాలను ఎదురుకోవాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు.

# సమస్యల పరిష్కారంలో అధికారులు భాగస్వామ్యం కావాలి

- ఎస్‌సి, ఎస్‌టిల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది : ఎంపి
- ఎస్‌సి, ఎస్‌టి సమస్యల పరిష్కారంలో జిల్లా యంత్రాంగం ముందంజలో ఉంటుంది
- డివిజన్ స్థాయిలో ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ సమావేశాలు విధిగా నిర్వర్తించాలి
- ఈ నెల 21 న ఎస్‌సి, ఎస్‌టిలకు పరిశ్రమల స్థాపనకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు : జిల్లా కలెక్టర్






చిత్తూరు, జూలై 14 మనం న్యూస్: ఎస్.సి, ఎస్.టిల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని చిత్తూరు పార్లమెంట్ సభ్యులు ఎన్. రెడ్డెప్ప పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయం లోని సమావేశపు మందిరం నందు జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా చిత్తూరు పార్లమెంట్ సభ్యులు పాల్గొన్నారు. వీరితో పాటు చిత్తూరు ఎస్పి రిషాంత్ రెడ్డి, డిఆర్‌ఓ ఎన్ రాజశేఖర్, జెడ్పి వైస్ ఛైర్మన్ రమ్య, ఏ ఎస్ పి శ్రీలక్ష్మి, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎంపి మాట్లాడుతూ జిల్లాలో ఎస్.సి, ఎస్.టి ల సమస్యల విషయంలో కలెక్టర్, ఎస్.పి లు నికచ్చిగా వ్యవహరించి పరిష్కారం చూపుతున్నారని, ఇది చాలా సంతోషించ దగ్గ విషయం అన్నారు. సమస్య తెలిసిన వెంటనే స్పందించి, పరిష్కారంలో భాగంగా వెంటనే వారికి ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న జిల్లా కలెక్టర్‌ని ఎంపి ప్రత్యేకంగా అభినందించారు. ఎస్.సి, ఎస్.టి లకు సంబంధించి ఏవైనా సమస్యలు తన దృష్టికి తీసుక వస్తే పార్టీలకు అతీతంగా పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. ఎస్.సి, ఎస్.టి లకు సంబంధించి భూమి తగాదాలు, శ్మశానవాటిక, కులం పేరుతో దూషించడం వంటి సమస్యలను పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం సమిష్టిగా కృషి చేయాలని, అలా చేస్తే ప్రజలకు అధికారుల పై విశ్వాసం పెరుగుతుందని అన్నారు. సమస్యల పరిష్కారంలో కమిటీ, అధికారులు భాగస్వాములు కావాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ కుటుంబాలకు చెందిన 3 వేల మందికి అసైన్మెంట్ కమిటీ ఆమోదం తో త్వరలో పట్టాలు మంజూరు చేయనున్నట్లు, ఇందులో ఎస్.సి, ఎస్.టి లకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎస్.సి, ఎస్.టి ల సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం ముందంజలో ఉండి సత్వరమే స్పందిస్తుందని అన్నారు. జిల్లా స్థాయిలో విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగిన మూడు రోజుల తరువాత డివిజన్‌ల వారీగా డివిజన్‌ల స్థాయిలో విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను నిర్వహించాలని ఆదేశించారు. ఎస్.సి, ఎస్.టిలకు జిల్లాలో పరిశ్రమల స్థాపనకు గల అవకాశాలు, అందుకు ప్రభుత్వం ద్వారా అందించే ఆర్థిక సహాయం తదితర అంశాల పై ఈ నెల 21న అవగాహన కార్యక్రమంను చిత్తూరు నాగయ్య కళాక్షేత్రంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎస్.సి, ఎస్.టి హ్యాబిటేషన్‌లో శ్మశానవాటికల ఏర్పాటుకు సంబం ధించి ఇది వరకే చర్యలు చేపట్టి, శ్మశానవాటికకు హద్దులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో స్థాయిలో జరిగే విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలలో సభ్యులు వ్యక్తిగత సమస్యలు కాకుండా సమాజానికి ఉపయోగపడే సమస్యల పై ప్రస్తావించడం ద్వారా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, ఆ దిశగా సభ్యులు కృషి చేయాలన్నారు. చట్టం 1989 ద్వారా ఎస్.సి, ఎస్.టి లకు సహాయం, పునరావాసంలో భాగంగా జిల్లాలో మార్చి 21 నుండి జూన్ 30 వరకు 50 మందికి రూ.40,62,000 లు అందించడం జరిగిందని తెలిపారు. ఎస్.పి మాట్లాడుతూ ఎస్.సి, ఎస్.టి లకు సంబంధించి కేసుల నమోదులో పారదర్శ కంగా వ్యవహరించడం తో పాటు పరిష్కారం లో కూడా నిష్పక్షపా తంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణంపై జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నదని, ప్రత్యేక డ్రైవ్ పెట్టి అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. ఈ సమావేశంలో భాగంగా మార్చి 29న సమావేశంలో లేవనెత్తిన సమస్యలపై సంబందిత అధికారులు తీసుకున్న పరిష్కారాలకు సంబంధించిన వివరణను జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారి, కన్వీనర్ రాజ్యలక్ష్మి సభలో వివరించారు. అనంతరం కమిటీ సభ్యులు ఇతర సభకు హాజరైన సంఘాల నాయకులు కొన్ని సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. డివిఎంసి సభ్యులుగా పని చేస్తున్న వారికి మొదటి సారిగా గుర్తింపు కార్డులు మంజూరు చేసినందుకు జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు కమిటీ సభ్యులు. అనంతరం ప్రస్తావిస్తూ చిత్తూరు అంబేద్కర్ విగ్రహం వద్ద సుందరీకరణ పనులను బాగా చేయాలని, మండల స్థాయి, డివిజన్ స్థాయిలో విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను నిర్వహించాలని జిల్లా స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను రాష్ట్ర స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీకి సిఫారసు చేయడం ద్వారా సమ స్యల పరిష్కారానికి మార్గం దొరుకుతుందని తెలిపారు. ఈ సమావేశం లో జెడ్పి సిఈఓ ప్రభాకర్ రెడ్డి, సిపిఓ ఉమాదేవి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి ప్రభాకర్, ఎస్సి కార్పొరేషన్ ఈడి నరసింహులు, చిత్తూరు, నగరి ఆర్డిఓ లు రేణుక, సుజన, చిత్తూరు నగరపాలక సంస్థ అరుణ, డిఎస్పిలు, అడిషనల్ పబ్లిక్ ప్రాసి క్యూటర్లు, డివిఎంసీ సభ్యులైన మాదిగల అభివృద్ధి సంక్షేమ సం ఘం , చిత్తూరు బాబు, ట్రైబల్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ దేవరాజులు, సుబ్రమణ్య సేవ సమితి సెక్రెటరీ డేవిడ్, ఏపి అంబేద్కర్ యువ జన సంఘం, చిత్తూరు జిల్లా ప్రెసిడెంట్ వి.రాజ్‌కుమార్, సి.ఎల్లప్ప మెంబర్, ఇతర సంబంధిత అధికారులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పివి కెయన్ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్‌గా డా.జీవనజ్యోతి



చిత్తూరు,జూలై 14, మనం న్యూస్: కళాశాల అభివృద్ధికి అధ్యాపకులు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని చిత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నూతన ప్రిన్సిపాల్ డాక్టర్ పి. జీవన్ జ్యోతి కోరారు. నూతన ప్రిన్సిపాల్‌గా శుక్రవారం ఆమె పదవీ బాధ్యతలు స్వీకరిం చారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ నాక్ ప్రమాణాల కు అనుగుణంగా విద్యా బోధన జరగాలన్నారు. ప్రభుత్వానికి నివేదిక లు ఎప్పటికప్పుడు జాప్యం లేకుండా పంపాలన్నారు. స్వయం ఉపాధి కోర్సులను ప్రోత్సాహించాలని కోరారు. కళాశాల అభివృద్ధిలో విద్యార్థులను భాగస్వామ్యం చేయాలని చెప్పారు. కళాశాలలోకి ప్రవేశించగానే చీ క్యాడెట్లు గౌరవ వందనం సమర్పించారు. అధ్యాపకులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఎంఎస్సీ., బీఈడీ., ఎంఫిల్., పిహెచ్డి. చేసిన డా. పి. జీవన జ్యోతి 1973 జులై 16న జన్మించారు. బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీత అయిన జీవన జ్యోతి నేషనల్ హాకీ ప్లేయర్ కూడా. ప్రాథమిక విద్యను తిరుపతి కేంద్రీయ విద్యాల యంలో, డిగ్రీ విద్య శ్రీ పద్మావతి మహిళా కళాశాలలో అభ్యసించారు. పిహెచ్డి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీలో చేశారు. 1996 నవంబరు ఏడున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుర్రకొండలో స్కూల్ అసి స్టెంట్ గా అధ్యాపక జీవితాన్ని ఆరంభించారు. 2010 మార్చి 10న పదోన్నతిపై జూనియర్ కెమిస్ట్రీ లెక్చరర్‌గా కలికిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరారు. 2006 ఆగస్టు 16న పదోన్నతి మీద పీలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల డిగ్రీ లెక్చరర్‌గా చేరారు. పుత్తూరు, నగిరిలో లెక్చరర్‌గా పని చేసి, ప్రిన్సిపాల్ గా పదోన్నతి పై మన్యం జిల్లా, సీతం పేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒకటిన్నర సంవత్సరము సమర్థవం తంగా పని చేశారు. ప్రస్తుతం బదిలీపైన చిత్తూరు పివికే ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించారు.

# ఇంటింటికి ప్రచారంలో పులివర్తి సుధా రెడ్డి

- చంద్రగిరి అభివృద్ధి ఎక్కడన్నా...చెవిరెడ్డి అన్న
- రెండుసార్లు గెలిపించి తప్పు చేశామంటున్న ప్రజలు





చంద్రగిరి, జూలై 14, మనం న్యూస్ : ఇంటింటికి ప్రచారంలో చంద్రగిరి అభివృద్ధి ఎక్కడన్నా చెవిరెడ్డి అన్న అని చిత్తూరు పారమెంటు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ఆయన సతీమణి పులివర్తి సుధా రెడ్డి అన్నారు. శుక్రవారం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక పాతపేట పరిసర ప్రాంతాలలో ఇంటింటికి ప్రచారంలో ప్రతి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరిస్తూ, వైకాపా వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ, చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పథకాలను తెలియజేస్తూ, కరపత్రాలను పంచుతూ, వారి సమస్యలు ఓపిగ్గా నిదానంగా అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ రాగానే మీ సమస్యలను పరిష్కరిస్తానని చెప్పుతూ ముందుకు సాగారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రైనేజీ సమస్యలు ఉన్నా పట్టించుకోవడం లేదన్నారు. అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయడం లేదని మండిపడ్డారు. ఏరియా హాస్పిటల్‌ను పట్టించుకోవడం లేదని వైద్యులు, వైద్య సిబ్బంది, మందులు లేక .. ఏ చిన్న ఆరోగ్య సమస్య తలెత్తినా ప్రైవేట్ హాస్పిటల్ వైపు పరుగులు పెట్టాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా ఇన్ని సమస్యలు లేవని బాధపడ్డారు. ఎమ్మెల్యేగా రెండు సార్లు గెలిపించి తప్పు చేశామని ప్రజలు అంటున్నారు. ఎన్నికల ముందు మాత్రమే ఆయన దర్శనం లభిస్తుందన్నట్లు ప్రజలు వాపోతున్నారు.గత ఎన్నికల్లో పులివర్తి నాని గారిపై దుష్ప్రచారం చేసి తప్పుదారి పటించారని చెప్పారు. ఓటమి చెందినా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేస్తున్న నాని గారిపై పూర్తిగా నమ్మకం కలిగిందని మహిళలు అంటున్నారు. ప్రతి ఒక్కరు నానికి ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని సుధారెడ్డి గారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, జిల్లా ఉపాధ్య క్షులు గౌస్ బాష, రమేష్ రెడ్డి, డిష్ గోపి, సక్కూరు ధనంజయ రెడ్డి, రాజులు గారి వినోద్ కుమార్ రెడ్డి, కాపు వీధి సునీల్, నాయకులు, కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డులు, రైతు బజార్‌లో ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు

- జేసి

చిత్తూరు,జూలై 14, మనం న్యూస్: బియ్యము ధరల నియం త్రణలో భాగంగా జిల్లాలోని మార్కెట్ యార్డులు, రైతు బజార్‌లో ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు చేయడం జరుగుతున్నదని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ వద్ద గల సమావేశపు మందిరంలో జిల్లా అధికారులు, మార్కెటింగ్ శాఖ ఏడి పరమేశ్వరన్, డి ఎస్ ఓ శంకరన్,డి ఎం సివిల్ సప్లయిస్ మోహన్ మరియు బియ్యం విక్రయించే అసోసియేషన్ వారితో జిల్లా జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ.. జిల్లాలో 70 నుండి 80 వరకు బియ్యం కౌంటర్లను తెరిపించి ఒక కిలో రూ.44.50 లతో నాణ్యమైన సోనామ సూరి బియ్యము అమ్మవలసిందిగా ఆదేశించినారు. బియ్యం అమ్మకం కొరకు జిల్లాలో 10 మార్కెట్ యార్డులను మరియు చిత్తూరు రైతు బజార్ల నందు మరియు ప్రతి మండల కేంద్రములలో కౌంటర్లను నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు.



## స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగస్వాములు కండి

- కమిషనర్ డా.జె అరుణ
- చేపల మార్కెట్ పరిసరాలకు సరికొత్త రూపు



చిత్తూరు, జూలై 14, మనం న్యూస్: నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాల్లో నగర ప్రజలందరూ భాగస్వాములు కావాలని నగర కమిషనర్ డా. జె అరుణ పిలుపునిచ్చారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2023 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చేపల మార్కెట్ వద్ద ప్రత్యేక పరిశుభ్రతా కార్యక్రమాలను చేపట్టారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారి సహకారంతో చేపల మార్కెట్లో అపరిశుభ్రంగా ఉన్న గోడలను శుభ్రం చేసి పెయింట్ వేయించారు. అపరిశుభ్రంగా, మురికితో నిండిన గోడలను శుభ్రం చేయించి, తెలుపు రంగు పెయింట్ వేశారు. దీంతో చేపల మార్కెట్ పరిసరాలు సరికొత్త రూపు సంతరించుకుంది. ఈ సందర్భంగా కమిషనర్ డా. జె అరుణ మాట్లాడుతూ... మనం చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, మార్కెట్లో వ్యర్థాలను తడి, పొడిగా వేరుచేసి పరిస్థితి కార్మికులకు ఇవ్వాలన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2023 సిటిజన్ ఫీడ్ బ్యాక్ పై అవగాహన కల్పించి వారి చేత ఓటింగ్ చేయించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ సర్వేక్షన్ అంశాలపై జానపద కళాజాత ప్రదర్శన ఆకట్టుకుంది. క్లాత్ బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐఓసీఎల్ చిత్తూరు టర్మినల్ మేనేజర్ మురుగన్, కార్పొరేటర్లు అశోక్, ఎంహెచ్వో డా.లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్లు లోకనాథం, నరసింహ, వార్డ్ కార్యదర్శులు, స్థానికులు అల్తాఫ్, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## రేపు స్విమ్స్‌లో గర్భిణులకు నిర్వహించే అల్ట్రాసౌండ్ స్కానింగ్ రద్దు

తిరుపతి, జూలై 14, మనం న్యూస్ : శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) రేడియాలజీ విభాగం ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు ప్రతి ఆదివారం ఉచితంగా నిర్వహించే అల్ట్రాసౌండ్ స్కానింగ్ను 16వతేది ఆదివారం రద్దు చేస్తున్నట్లు స్విమ్స్ సూపరిడెంటెంట్ రాము శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 16వతేది నిర్వహించాల్సిన స్కానింగ్ పరీక్షలను తిరిగి 28వతేది నుంచి యధావిధిగా కొనసాగిస్తామన్నారు.

## రేపు తిరుమలలో డయల్ యువర్ ఈవో

తిరుమల,జూలై 14, మనం న్యూస్: డయల్ యువర్ ఈవో కార్యక్రమం జూలై 16వ తేదీ ఆదివారం ఉదయం 9 నుండి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది. ఈకార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డికి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు సంప్రదించవలసిన నెంబరు 0877-2263261.

# గిరిజన పిల్లలను చదివించాలి

- అర్హులైన గిరిజనులకు సంక్షేమ పథకాలు అందించాలి
- అధికారులు గిరిజన గ్రామాల్లో పర్యటించి సమస్యలను పరిష్కారించాలి
- రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు శంకర్ నాయక్







చిత్తూరు, జూలై 14, మనం న్యూస్ : నిజాయితీకి మారు పేరు, మోసం చేయని వారు,అవినీతికి పాలుపడని విశ్వాసం కలిగిన వ్యక్తి లు గిరిజనులని రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ పేర్కొన్నారు.కుప్పం నియోజకవర్గం,రామ కుప్పం మండలం,వీ ర్నమల పెద్ద తాండ గ్రామం నందు కుప్పం ఆర్డీఓ,శివయ్య, జిల్లా గిరిజన సంక్షే మ మరియు సాధికారత అధికారి ఏ.మూర్తి, సర్పంచ్ మోహన్ నాయక్,యం.పి టి సి సభ్యులు రవి నాయక్ తో కలసి రాష్ట్ర ప్రభుత్వం గిరిజనల అభివృద్ధికి అందిస్తున్న సంక్షేమ పథకాలు ఆములు తీరుపై శాఖల వారిగా మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాయితీకి మారుపే రు, మోసం చేయడం తెలియని వారు, అవినీతికి దూరంగా విశ్వా సం కలిగిన వ్యక్తులు గిరిజనులని అలాంటి గిరిజనలకు ప్రభుత్వం అందించే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన వారి అందరికి అందించాల్సిన బాధ్యత అధికారుల పై ఉందన్నారు. అటవీ,ప్రభుత్వ భూములలో గిరిజనులు ఇల్లు నిర్మించు కున్నాను, వ్యవసాయం చేసుకుంటు వారి అనుభవంలో ఉన్న అభూమి పై ఆ గిరిజనల కు పూర్తి హక్కు ఉంటుందని చట్టం చెప్పుతుందని తెలిపారు .కీర్తిశేషులు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గిరిజనుల కు కొన్ని లక్షల భూమిని పట్టాలు అందజేశారని,వారి తండ్రిని ఆదర్శంగా తీసుకొని ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా అర్హులైన గిరిజనలకు భూ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గిరిజన ప్రజలు అన్ని విధాలుగా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి గిరిజనలకు ప్రత్యేక పంచాయతీలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గిరిజన లు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశమన్నారు. విద్య ఒక్కటే వారికి ఆస్తిని, గిరిజన పిల్లలు అందరు బాగా చదువుకోవాలన్న ఉద్దేశంతో అమ్మ ఒడి,జగనన్న వసతి దీవెన, విద్య దీవెన తో పాటుగా జగనన్న విద్య కిట్,జగనన్న గోరుముద్ద పథకాలను ఆములు చేయడం జరుగుతుందని దీన్ని గిరిజన ప్రజలు అందరు ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు. రాజ్యాంగం గిరిజనలకు కల్పించిన హక్కులను వారికి అందేలా అధికారు చర్యలు తీసుకోవాలని సూచించారు. అమాయకులైన గిరిజనలకు అన్యాయం జరిగితే కమీషన్ చూస్తూ ఉండదని కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గిరిజన గ్రామలలో 20 మంది పిల్లలు ఉంటే మినీ అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని, అవసరమైన గిరిజన గ్రామా లలో శ్మశాన వాటికకు భూములు కేటాయించాలని, సిసి రోడ్లు, ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మల చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశిం చారు. వైద్య అధికారులు తరచుగా గ్రామాల్లో పర్యటించాలని, ఉపాధి హామీ పథకం ద్వారా ఎక్కువమందికి పని దినాలు కల్పించాలని, గిరిజ న రైతులు పంటలకు భీమా డబ్బులు రాలేదని, వ్యవసాయ అధికారి అందుబాటులో లేరని, అదనముగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటు చేయాలని రైతుల కోరగా వీటికి సంబంధించి పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులు ఆదేశించారు. అన్ని శాఖ అధికా రులు గిరిజన గ్రామాలలో పర్యటించి గ్రామాలలో ఉన్న సమస్యలను పరిస్కారించాలన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న గిరిజనుల కు ఉన్న సమస్యలకు సంబంధించి ఇచ్చిన అర్జీలను స్వీకరించి వీటిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని కుప్పం ఆర్డీవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మురళి,యం పి డి ఓ.రాధాకృష్ణ, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, సర్పంచులు చిన్నారాజు నాయక్, భాస్కర్ నాయక్, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న గవర్నర్‌కు ఘన స్వాగతం



తిరుపతిటౌన్, జూలై 14, మనం న్యూస్:తిరుపతి జిల్లాలోని జాతీయ సంస్కత యూనివర్సిటీ లో మూడు రోజుల పాటు జరుగుతున్న జాతీయ సంస్కృత సదస్సు ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనుటకు శుక్రవారం మధ్యాహ్నం 12.45 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌కి ఘన స్వాగతం లభించింది. జిల్లా కలెక్టర్ కే వెంకట రమణా రెడ్డి, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, తిరుపతి నగర పాలక సంస్థ కమీషనర్ హరిత, కేంద్ర సాంస్కృతిక శాఖ సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీనివాసరావు గవర్నర్‌కి ఘన స్వాగతం పలికారు. వీరితో పాటుగా లైజన్ ఆఫీసర్ భాస్కర్ నాయుడు,కాళహస్తి ఆర్డీఓ రామా రావు, ఏర్పోర్ట్ సి ఎస్ ఓ రాజశేఖర్, తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

## శ్రీ పద్మావతి అతిథి గృహానికి చేరుకున్న గవర్నర్



తిరుపతి, జూలై 14, మనం న్యూస్: తిరుపతి జిల్లాలోని జాతీయ సంస్కృత యూనివర్శిటీలో మూడు రోజుల పాటు జరుగుతున్న జాతీయ సంస్కృత సదస్సు ముగింపు కార్యక్రమశీలో ముఖ్య అతిథిగా పాల్గొన్నటకు శుక్రవారం మధ్యాహ్నం 1.20 గంటలకు శ్రీ పద్మావతి అతిథి గృహం కు చేరుకున్న గవర్నర్ అబ్దుల్ నజీర్ వారికి టి టి డి ఈవో ధర్మారెడ్డి, జె ఈ ఓ వీరబ్రహ్మం, తిరుపతి ఆర్డిఓ కనకనర్సారెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సాయంత్రం 5.30 గంటలకు జాతీయ సాంస్కృత యూనివర్సిటీలో జరిగే సదస్సు ముగింపు కార్యక్రమంలో గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

## స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

- ప్రాజెక్ట్ డైరెక్టర్ తులసి



పూతలపట్టు, జూలై 14, మనం న్యూస్ : స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా ప్రాజెక్టు ఆఫీసర్ తులసి తెలిపారు. పూతలపట్టు వెలుగు కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పీడీ మాట్లాడుతూ సంఘ సభ్యులు బ్యాంకులో తీసు కున్న రుణాలు సకాలంలో చెల్లించి తిరిగి రుణాలు పొందా లన్నారు. గ్రూప్ సభ్యులు గ్రామాల్లో ఐక్యమత్యంగా ఉండి గ్రామ అభివృద్ధి కూడా తోడ్పడాలన్నారు ప్రతినెల గ్రూప్ సభ్యులు సమావేశాలు నిర్వహించి మినిట్ బుక్స్ క్రమం తప్పకుండా రాసు కోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఏపీఎం నాగరత్నం, వెలుగు సీసీలు, ఎమ్మెస్ లీడర్లు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెష్ బస్సును ప్రారంభించిన కేంద్ర మంత్రి



తిరుపతి, జూలై 14, మనం న్యూస్ : బెంగుళూరు-తిరుపతి మార్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్రెష్ ఈవి బస్ ఫ్లీట్‌ను కేంద్ర రోడ్డు రవాణా హైవేస్ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ జెండా ఊపి ప్రారంభించారు.స్థానిక తాజ్ హోటల్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన మాటాడుతూ ఎలక్ట్రికల్ బస్సులు రాక కాలుష్యం తగ్గడానికి దారి తీస్తుంది. అలాగే డీజిల్,ముడి చమురు దిగుమతిపై ఆధారపడటాన్ని కూడా తగ్గించగలుగుతుందన్నారు.పర్యావరణ అనుకూల రవాణాను ప్రోత్సహించడం, కర్బన ఉద్గారాలను తగ్గించడం కోసం ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన ముందడుగు. కస్టమర్ అనుభవం, భద్రత, ఆవిష్కరణలపై ఫ్రెష్ బస్ దృష్టి ప్రశంసనీయం అన్నారు. అనంతరం ఫ్రెష్ బస్ వ్యవస్థాపకుడు సుధాకర్ రెడ్డి చిర్రా మాట్లాడుతూ దేశాభివృద్ధికి స్వచ్ఛమైన ఇంధన పరిష్కారాలను ప్రోత్సహించడంలో నిబద్ధతతో కృషి చేస్తున్నందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఫ్రెష్ బస్సు హరిత భారతదేశం దిశగా ముందడుగు వేస్తుంది. మా ఎలక్ట్రిక్ బస్సులు అత్యాధునిక సాంకేతికతను కలిగి ఉంటాయి, ఇవి ప్రయాణికుల సౌకర్యాన్ని పెంచడమే కాకుండా కఠినమైన నాణ్యతా ప్రమాణాలను కూడా కలిగి ఉంటాయి. టెయిల్పైప్ ఉద్గారాలను తొలగించడం ద్వారా, ఈ బస్సులు వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి మరియు పౌరుల మొత్తం జీవన నాణ్యతను మెరుగుపరచడానికి గణనీయంగా దోహదపడతాయి.ఒక్క ఫ్రెష్ బస్సు 90,000 లీటర్ల డీజిల్ ఒక సంవత్సరం వ్యవధిలో ఆదా చేస్తుందన్నారు.దాదాపు 200టన్నుల సిఓ 2 ఉద్గారాలను తగ్గిస్తుంది. ఇది పర్యావరణంపై దాదాపు 10,000 చెట్ల ప్రభావానికి సమానం అని అన్నారు. ఢిల్లీ,హైదరాబాద్, చెన్నై,ముంబై,అహ్మదాబాద్,గోవా,పూణే మరియు ఇతర ప్రధాన నగరాలను కలుపుతున్న రూట్లతో సహా భారతదేశంలోని టాప్ 100 రూట్లను లక్ష్యంగా చేసుకుని ఫ్రెష్ బస్ తదుపరి దశలో తన సేవలను విస్తరించాలని యోచిస్తోందని తెలిపారు. తిరుపతి కాణిపాకం మధ్య మరో ఎలక్ట్రికల్ బస్సు ని కూడా మంత్రి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రోడ్డు భవనాల శాఖ కమిషనర్ ప్రద్యున్న, జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ బాలాజీ, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, తుడా కార్యదర్శి లక్ష్మి, పలు విభాగాల అధికారులు,రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జగన్‌ను ఓడించడం చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లకు సాధ్యం కాదు

- గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి



తిరుపతి, జూలై 14, మనం న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఓడించడం చంద్రబాబుకి, అతన్ని సమర్ధించే పవన్ కళ్యాణ్ కి సాధ్యపడే విషయం కాదని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి స్పష్టం చేశారు. తిరుపతి ఆరవ డివిజన్ లో శుక్రవారం ఉదయం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి పర్యటిస్తూ జగనన్న సంక్షేమ పథకాల గురించి వివరించిన అనంతరం మీడియా ప్రతినిధులతో భూమన కరుణాకర రెడ్డి మాట్లాడారు. గత ఎన్నికల కంటే ఈసారి జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మరిన్ని మెజార్టీ స్థానాల్లో వైఎస్సార్ సీపీని గెలిపించాలని ప్రజలంతా ఉవ్విళ్లూరుతున్నారని భూమన చెప్పారు. కిందటి ఎన్నికల్లో గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో వైఎస్సార్ సీపీకి కొంత శాతం మేరకు ఓటింగ్ తగ్గిందని... అయితే ముఖ్యమంత్రి గా జగనన్న చేస్తున్న మంచి పనులు కారణంగా ఈసారి పట్టణ ప్రాంతాల్లో కూడా గణనీయంగా తమకు ఓటింగ్ పెరగనుందని ధీమా వ్యక్తం చేశారు. చంద్రబాబును, పవన్ కళ్యాణ్ లను ప్రజలు పూర్తిగా మట్టుపెట్టే పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. జగనన్నకు ఉన్న ప్రజాదరణ ముందు గెలవలేమన్న భయంతోనే ఓర్వలేని శక్తులన్నీ జగన్ మోహన్ రెడ్డి మీద ఇష్టమొచ్చినట్టు తమ అక్కసు వెళ్లగక్కుతున్నాయని ఆక్షేపించారు. పేదల అభ్యున్నతి కోసమే అంటూ పుట్టుకొచ్చిన అనేక రాజకీయ పార్టీలు... అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల మంచి గురించి పట్టించుకోని కారణంగా పతనం అవుతూ వస్తున్నాయని, అందులో చంద్రబాబు పార్టీ మొదటి స్థానం వహిస్తుందన్నారు. అయితే జగనన్న ప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రజల పక్షం వహించి అనేక మంచి కార్యక్ర మాలను చేపట్టిందని.. దేశం లోనే మరే ఇతర ప్రభుత్వాలు గానీ మరే పాలకులు గానీ చేయని విధంగా జగనన్న ప్రజాహిత కార్యక్రమాలను చేపట్టారని ప్రశంసించారు. చంద్రబాబు మాత్రం ధనవంతులతో కలిసి పేదలకు కీడు తలపెడుతున్నారని భూమన ధ్వజమెత్తారు.

## జగనన్న సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన



రామసముద్రం, జూలై 14, మనం న్యూస్: మండలంలోని మాలేనత్తం మరియు ఎలావానెల్లూరు లో జగనన్న సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన.మాలేనత్తం సర్పంచ్ కొండూరు శ్రీనాథ్ రెడ్డి సచివాలయ పరిధిలో ఎంపీపీ కుసుమకుమారి అధ్యక్షతన సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలకు పలు అంశాల పైన, వైస్ ఎంపీపీ రమణ రెడ్డి, మాట్లాడు తూ ముఖ్య మంత్రి పేద ల పక్షపాతి మహిళలకుఎన్నోసక్షేమ పథకాలు అందించారన్నారు. మాలేనత్తం పంచాయతీ లో ఎన్నో అభివృది పనులు చేశారు, రోడ్లు. ఇల్లస్థలాలు. ఇచ్చినఘనత, ముఖ్య మంత్రి జగన్అన్న అని అన్నారు, అలాగే సింగిల్ విండో అధ్యక్షులు కేశవ రెడ్డి మాట్లాడుతూ, జగన్ మోహన్ రెడ్డి పరిపాలనకు చంద్రబాబు పాలనతేడా చూడాలని అన్నారు, చంద్రబాబుపాలనలో డ్వాక్రా ఋణమాఫీ చేస్తానని, బ్యాంకు లో ఉన్న బంగారం మహిళలకు ఇప్పిస్తానని ఇంటికిఒక ఉద్యోగం ఇప్పిస్తానని అన్నారు, గెలిచిన తరువాత మహిళలను మోసంచేశారు అని అన్నారు.పవన్ కళ్యాణ్ వాలంటీరీలపై అనుచిత వాక్యులు చేసినందుకు వాలంటీర్ల కు క్షమాపణ చెప్పాలి అన్నారు. ఎంపి మిథున్ రెడ్డి మరియు మంత్రి పెద్ది రెడ్డి రామచంద్రారెడ్డి ఎన్నో అభివృద్ధి కార్యమాలు చేస్తున్నారిని వారికి మనము అండగా ఉండాలని అన్నారు. ఉచితంగా సర్టిఫికెట్లు అందించారు. అనంతరం ఎలావా నెల్లూరు పంచాయతీ సచివాలయ పరిధిలో, సర్పంచ్,ఉదయ్శంకర్ రెడ్డి ఎంపీటీసీ పార్వతమ్మ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు.గతంలో వివిధ కారణాలతో టెక్నికల్ ప్రాబ్లం తో లబ్ధి పొందని వారుకు తక్షణ మార్గాలను చూపించారు. పద్నాలుగు సంత్సరాలు ముఖ్య మంత్రి గాఉన్న చంద్రబాబు మండలానికి ఏమి చేశారుఅని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ భాస్కర్ గౌడ్, మండలసచి వాలయ కన్వీనర్ నందరెడ్డి ,మాజీ అధ్యక్షులు కొండూరు కృష్ణా రెడ్డి,బీసీ సెల్ అధ్యక్షులు తిమ్మయ్య రాధరెడ్డి, .సర్పంచ్ ,సుబ్బారెడ్డి. గెవన్న ఉపస ర్పంచ్ మునిరెడ్డి, నాగరాజ, శ్రీనివాస్ రాజు ఎంపిడిఓ నారాయ ణస్వా మి,డీటీ శ్రీ నివాసులు, ఏఇ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఎస్సి సెల్ అధ్యక్షులు కృష్ణప్ప, కొమ్మునారాయణ స్వామి సచివాలయ కన్వీనర్లు, గ్రామ వాలంటీర్లు, గృహ సారదలు, ప్రజా ప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ విద్యార్థులకు నెక్స్ట్ స్క్రీనింగ్

- పరీక్ష అమలుపై జాతీయ వైద్య కమిషన్ ప్రకటన



తిరుపతి, జూలై 14, మనం న్యూస్ : భారతదేశంలో లేదా విదేశాలలో ఎం.బి.బి.ఎస్ చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు మరియు అప్రయోజనాలపై చాలా గందరగోళం ఉంది. ఆంధ్రప్రదేశ్లో దాదాపు 68,000 మంది విద్యార్థులు నీట్-యూజీ పరీక్షకు హాజరయ్యారు. మొత్తం 6435 సీట్లతో 37 మెడికల్ కాలేజీలు ఉన్నాయి, వాటిలో 13 ప్రభుత్వ కళాశాలలు మాత్రమే 2485 సీట్లు ఉన్నాయి.జూలై 9, 2023 ఆదివారం నాడు తిరుపతిలోని పీలేరులోని ఆర్ఆర్ రెసిడెన్సీ మరియు ఎంఆర్ పల్లి కార్యాలయంలో మెడికో అబ్రాడ్ కన్సల్టెంట్స్ అవేర్నెస్ మీట్ మరియు అడ్మిషన్ క్యాంప్ నిర్వహించారు. బెలారస్ దేశంలో ఎం.బి.బి.ఎస్ 100% ఎన్.ఎం.సి నిబంధనలను నెరవేరుస్తోందని వి.రాజారామ్, మేనేజింగ్ పార్టనర్ వివరించారు. బెలారస్లోని గోమెల్ స్టేట్ మెడికల్ యూనివర్శిటీలో 500 మందికి పైగా భారతీయ విద్యార్థులు ఉన్నారు, వారిలో 250 మంది తిరుపతి మరియు చుటుపక్కల ప్రాంతాలకు చెందినవారు.తిరుపతిలో రిజిస్టర్ అయిన బెలారస్ పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని భద్రతా పరిస్థితులు, హాస్టళ్లలో కేర్టేకర్ సదుపాయాలు, గోమెల్ స్టేట్ మెడికల్ యూనివర్శిటీలో చదువుతున్న దాదాపు 200 మంది బాలికలు, అత్యుత్తమ క్లినికల్ ఎక్స్పోజర్, హైక్వాలిటీ స్టడీస్ గురించి ఔత్సాహిక విద్యార్థులు మరియు తల్లిదండ్రులకు తెలియజేశారు. ప్రెసిడెంట్- వి. కిరణ్ ఎస్.వి. మెడికల్ కాలేజీ పి.అర్. ఒ జనరల్ సెక్రటరీ జె .గోపి మరియు పద్మావతి గరల్స్ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ పి. ప్రియవర్ధన్ బాబు, బెలారస్ పేరెంట్స్ అసోసియేషన్ నుండి తల్లిదండ్రులకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎన్.ఎం.సి, మార్గదర్శకాలు మరియు నెకస్ట్ పరీక్ష భారతదేశం మరియు విదేశాలలో ఎం బి బి ఎస్ చేయాలని కోరుకునే విద్యార్థులలో పెద్ద గందరగోళాన్ని తీసుకువచ్చింది. చట్టపరమైన నిబంధనలపై అవగాహన కల్పించడంతోపాటు ఫైనల్ డిగ్రీల నమోదు, విదేశీ మెడికల్ డిగ్రీ గుర్తింపుపై తల్లిదండ్రుల సందేహాలను నివృత్తి చేసేందుకు, విద్యార్థులకు సహాయం చేసేందుకు 16.07.2023 (ఆదివారం) హోటల్ ఫార్చ్యూన్ కెన్సెస్లో పెద్ద సదస్సు నిర్వహించనున్నట్లు రాజారాం తెలియజేశారు. జూలై 16న తిరుపతిలోని హోటల్ ఫార్చ్యూన్ కెన్సెస్లో జరిగే సెమినార్లో తమ సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశాన్ని పొందాలని బెలారస్ పేరెంట్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ బాడీ ఔత్సాహిక విద్యార్థులు మరియు తల్లిదండ్రులను కోరింది.

## గుడిపల్లి రెవిన్యూ కార్యాలయంలో విఆర్ఏ ఆత్మహత్య



కుప్పం, జూలై 14, మనం న్యూస్ : గుడి పల్లి మండలం సంబం దించినా అనుకున్న వాళ్లు ఎవరూ లేరు.. ఒంటరి జీవితంభారమై పోయా..? కొన్ని సంవత్సరాలుగా ఇదే మనోవేదన, తాసిల్దార్ కార్యాలయంలో పడుకోవడం..అక్కడే ఉద్యోగం చేయడం ఇదే గోవిందప్ప దినచర్య..? కానీ ఎలా జరిగిందో..? ఏం జరిగిందో తెలియ దుగాని శుక్రవారం ఉదయం పని చేసే తాసిల్దార్ కార్యాలయం నందు ఫ్యాన్ కి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన వెలుగులోకి వచ్చింది.వివరాలు ప్రకారం గుడిపల్లి మండలం తాసిల్దార్ కార్యాలయంలో గోవిందప్ప స్వంత ఊరుపెద్ద కొటామాకనపల్లె గ్రామానికి చెందిన వి. గోవిందప్ప(72) విఆర్ఎగా పని చేస్తున్నారు. వయస్సు మీద పడిన తహసీల్దార్ కార్యాలయం మాత్రం వీడి పోలేదు. తనకు ఎవరు లేకపోవడంతో ఇక్కడే తినడం, ఇక్కడేపడుకోవడం. కానీ శుక్రవారం ఉదయం కార్యాలయంకు వచ్చిన సిబ్బందికి కార్యాలయంకు లోపల గడి పెట్టడంతో అనుమానం వచ్చి తలుపులుబాధడంతో ఎంతకు తెరుచుకోకపోవడంతో అనుమానం వచ్చిన సిబ్బంది ఓ పక్కన కిటికీ ఓపెన్‌లో ఉండడంతో లోపలకి చూసి ఒక్క సరిగా భయబ్రాంతులకు గురయ్యారు. వెంటనే విషయం తహసీల్దార్‌కి తెలియజేశారు. అయన వెంటనేగుడుపల్లె పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని తలుపు బద్దలు కొట్టి చూడగా ఫ్యాన్‌కు వేలాడుతున్న గోవిందప్ప మృత దేహాన్నిపోస్టు మార్టం నిమి త్తం కుప్పం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా పెద్దకోట మాకులపల్లెలో గోవిందప్ప మృత దేహానికి గుడుపల్లె తాసిల్దార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు.గుడుపల్లి మండలం ఓ ఎన్‌కొత్తూరు గ్రామపంచాయతీ పెద్దకోటమాకుల పల్లి గ్రామానికి చెందిన. గోవిందప్ప, వయస్సు. 72 సం.రాలు, కులం, కొత్తూరు గ్రామ పంచాయతీ వి ఆర్ ఏగా విధులు నిర్వర్తించే వాడు. ఇతనికి ఇద్దరు భార్యలు1) గోవిందమ్మ, 2) జయమ్మ అను ఇద్దరు భార్యలు కలరు. వీరికి పిల్లలు లేరు. ఇద్దరు భార్యలు కూడా గోవిందప్ప ను వదిలి వాళ్ళ పుట్టింటికి వెళ్ళిపోయి ఉన్నారు. విఆర్ఏ గోవిందప్ప ఉద్యోగం చేసుకుంటూ గుడుపల్లి హోటళ్లలో తినుకొంటూ అప్పుడప్పుడువారి సొంతూరుకు పోయి అతని అన్నదమ్ముల ఇండ్లలో ఉంటూ ఉద్యోగం చేసుకునేవాడు. విధులలో భాగంగా రాత్రి రెవిన్యూ కార్యాలయంలో రాత్రి డ్యూటీ గోవిందప్ప అతనితో పాటు బోయనపల్లి గ్రామానికి చెందిన మరో విఆర్ఏ గోవిందప్ప ఇద్దరు ఉండి. ఉదయం 6.00 గం.కు బోయనపల్లికి చెందిన విఆర్ ఏగోవిందప్ప ఇంటికి వెళ్లడంతో తరువాత విఆర్ఏ. గోవిందప్ప తహశీల్దార్ కార్యాలయంలో లోపలి వైపు గడియ పెట్టి లోపలి వైపు ప్యానుకు వైరుతో ఉరి వేసుకున్నాడు.

## రేపు లవకుశ నాటక ప్రదర్శన

- సుబ్బరాజు నాట్య కళా పరిషత్తు

తిరుపతి ప్రెస్ క్లబ్, జూలై 14, మనం న్యూస్ : చంద్రగిరి , (క్లాక్ టవర్) బస్టాండ్ వద్ద ఈనెల 16వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు గొప్ప భక్తి రస లవకుశ నాటక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు ... తిరుపతి వారి సుబ్బరాజు నాట్య కళాపరిషత్ స్థాపకులు కోనేటి సుబ్బరాజు పిలుపునిచ్చారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో గురువారం మీడియాతో సుబ్బరాజు మాట్లాడుతూ.. బస్టాండ్ సమీపంలోని చారిత్రాత్మకమైన టీటీడీ వారి కోదండ రామస్వామి ఆలయం ను దర్శించుకుని , అనంతరం తమ నాటక ప్రదర్శనని తిలకించవచ్చు నని ఈ సందర్భంగా నాటక ప్రియులకు తెలియజేశారు. విలేకరుల సమావేశంలో కళాకారులు శాంబోలు హరినాథ్ , గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సేవల్లో పురోగతి సాధించాలి
### : డిఎంఅండ్‌హెచ్‌ఓ యుగంధర్




అనంతపురం, జులై 14, మనం న్యూస్ : వైద్య సేవల్లో పురోగతి సాధించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. యుగంధర్ సూచించారు. శుక్రవారం తన కార్యాలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లకు వైద్య ఆరోగ్య శాఖలో అమలు జరుగుతున్న మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకారంతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు పూర్తిస్థాయి వ్యాధి నిరోధక టీకాలు వేయడమే ఇంద్రధనస్సు కార్యక్రమం ఉద్దేశ్యమన్నారు.ఈ వాక్సిన్ చిన్న పిల్లలకు వేయడం వల్ల టి.బి, కోరింత దగ్గు, ధనుర్వాతం, నిమోనియా, పోలియో, తట్టు, మెదడు వాపు, మొదలగు వ్యాధులను నివారించవచ్చని తెలిపారు. అలాగే వైద్య శాఖలో అమలు జరుగుతున్న కార్యక్రమాలపై తగిన అవగాహన ఏర్పరచు కోవాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని వైద్య సేవల యందు పురోగతి సాధించాలని కోరారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ చెన్నకేశవులు, ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వేలెన్స్ అధికారి డాక్టర్.భవాని, డాక్టర్ మనోజ్, డాక్టర్ మహేంద్రనాథ్, డాక్టర్ శ్రీహర్ష,తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ రాయలసీమ కరపత్రాలు విడుదల



పెనుకొండ, జులై 14, మనం న్యూస్ : రాయలసీమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి సీమను అభివద్ధి బాట పట్టించేందుకు హామీ ఇస్తూ విడుదల చేసిన మిషన్ రాయలసీమ కరపత్రాలను సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే బి.కె పార్థసారథి శుక్రవారం తన పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ తెలుగుయువత ప్రధాన కార్యదర్శి ఎగువింటి శ్రీనివాసులు, రాష్ట్ర కమిటీ సభ్యులు నరేష్ యాదవ్,అంబులెన్స్ రమేష్, పుల్లప్ప చౌదరి, పార్లమెంట్ కమిటీ స భ్యులు జావీద్ భాష,బళ్ళారి సుధాకర్,శ్రీధర్ కురుబ,శ్రీకంఠపురం అంజి, భూమయ్య గారిపల్లి అంజి, యువ తేజ,పెనుకొండ శ్రీనివాస్ పల్లి, గోరంట్ల మండల తెలుగుయువత సభ్యులు నరేంద్ర రాయల్, మణి శేఖర్ రెడ్డి, భరత్ ఆగిసం, బాలకష్ణ ,కార్తీక్ యాదవ్, గుట్టూరు నాగరాజు, సానిపల్లి సూరి, కురుబవాండ్ల పల్లి శేఖర్, అల్తాప్,జిరాక్స్ శీనా తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సలహా మండలి సమావేశం



గార్లదిన్నె, జులై 14, మనం న్యూస్ : శుక్రవారం స్థానిక ఆర్ బి కే కేంద్రము నందు మండలస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరి, ఏడిఏ రవి, ఎంపీపీ వెంకటనారాయణ, హెచ్ ఓ ధనుంజయ, వెటర్నరీ డాక్టర్ రమేష్, ఆసిఫ్ మత్స్యశాఖ అధికారి మరియు మరియు మండల ఏ ఏ బి కమిటీ సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఉమామహేశ్వరి మాట్లాడుతూ రానున్న రోజుల్లో వర్ష సూచన వున్నది కనుక రైతులందరూ వేరుశనగ, కంది మరియు ఇతర పంటల సాగుకి సిద్ధంగా ఉండాలని కోరారు. జూలై మాసం చివరి వారం వరకు కూడా వర్షాలు రాకపోతే అప్పుడు ప్రత్యామ్నాయ పంటలు ఉలవలు, చిరు. దాన్యాలు ఐన జొన్న, రాగి, కొర్ర పంటలు సాగు చేసుకోవలని రైతులకు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ మాట్లాడుతూ, చిరుధన్యాలు పంటలు సాగు చెయ్యాలి అనుకున్నా రైతులకు వ్యవసాయ శాఖ నుండి సహాయం, అందిస్తా మని తెలియజేశారు.అలాగే పీఎంకిసాన్ ఈ- కేవైసీ జూలై నెల 25-07-2023 వరకు అవకాశం ఉందన్నారు. కనుక ఈ అవకాశంను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి.స్రవంతి ఏఈవోలు రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



హిందూపురం టౌన్, జూలై 14, మనం న్యూస్ : వారది చారిటబుల్ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో వీడి రోడ్ సమీపంలోని చిన్మయ స్కూల్ విద్యార్థులకు 25 వేల రూపాయలు విలువగల పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు నిమ్మకాయల రాము మాట్లాడుతూ ప్రతిభ, నిరుపేద విద్యార్థులకు ఎల్లప్పుడూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ట్రస్టు ద్వారా సేవలు మరింత విస్తతం చేస్తామని ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహి స్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు డి.ఆర్.జి శ్రీకాంత్, మంజునాథ్, చంద్ర,పవన్, చరణ్, విజయ్, మహేష్, విశ్వహిందూ పరిషత్ నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషశ్రీ, రూప లేఖ, ఉపాధ్యాయుడు పవన్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు సక్రమంగా పని చేయాలి

- ప్రభుత్వ ప్రాధాన్యత పనులను వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ యం.గౌతమి



అనంతపురం, జూలై 14, మనం న్యూస్ ప్రతినిధి : క్షేత్ర స్థాయిలో అధికారులు సక్రమంగా పని చేయాలని, ప్రభుత్వ ప్రాదాన్యత పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. గౌతమి ఆదేశించారు. శుక్రవారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్. కె.ఎస్.జవహర్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.స్థిరమైన అభివద్ధి లక్ష్యాలు, వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్ అవార్డు, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమంలో ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఎస్డిజి ఇండికేటర్స్, విద్య, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై అయన జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. అనంతపురం కలెక్టరేట్ నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ యం. గౌతమి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా బడి బయట ఉన్న పిల్లలను వంద శాతం బడిలో చేర్పించే విధంగా అన్ని చర్యలు తీసుకున్నామని దీనికే ప్రత్యేక డ్రైవ్ ను విద్యాశాఖ అధికారి ద్వారా ఇదివరకే క్షేత్రస్థాయి లో చేపట్టడం జరిగిందన్నారు. నాడు -నేడు పనులకు సంబంధించి నిర్దేశిత సమయం లో పూర్తయ్యే విధంగా ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకున్నట్లు ఆమె తెలిపారు. అలాగే జగనన్న విద్యా కానుక కు సంబంధించి 2,18,341 మంది విద్యార్థులు నమోదు కాగా అందులో ఇప్పటివరకు 2,01,785 మంది విద్యార్థులకు జగనన్న విద్య కానుక కిట్లను పంపిణీ చేయడం జరిగిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దష్టికి కలెక్టర్ తీసుకువెళ్లారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పనుల పురోగతిపై సమగ్ర శిక్ష, విద్యాశాఖ, మున్సిపల్, మైనర్ ఇరిగేషన్, ఏపీ ఈ డబ్ల్యూ ఐ డి సి, ఆర్ డబ్ల్యూ ఎస్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ అన్నింటిలోనూ జిల్లా ముందంజలో ఉండే విధంగా అధికారులు కషి చేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దష్టికి తీసుకువస్తే క్షేత్రస్థాయిలో వాటి పరిష్కారానికి కషి చేస్తామన్నారు. వచ్చే వారంలోగా ప్రాధాన్యత భవన నిర్మాణ పనుల్లో పురోగతి కనిపించేలా పనిచేయాలని ఆమె ఆదేశించారు. ముఖ్యంగా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్న గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, అంగన్వాడి, వైయస్సార్ క్లినిక్ లు, తదితర ప్రభుత్వ శాశ్వత భవన నిర్మాణాలపై దష్టిని సారించి వెంటనే పనులు పూర్తి చేసి ఆయా శాఖలకు అప్పగించాలని పంచాయతీరాజ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నాడు- నేడులో భాగంగా జరుగుతున్న పనులను వేగవంతంగా చేపట్టి ఆగస్టు 31 లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ విషయమై మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవో, ఇంజనీరింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సమన్వయ సమావేశం నిర్వహించి సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు వేగవంతంగా జరిగేలా చూడాలన్నారు. నిర్దేశించిన సమయానికి భవనాలు పూర్తి కావాలని, ఆన్లైన్లో కూడా అప్డేట్ చేయాలన్నారు. భవన నిర్మాణపై సంబంధిత శాఖ అధికారులు కూడా ఫాలోఅప్ చేయాలని, నిత్యం సమావేశాలు నిర్వహించి పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు సక్రమంగా పనిచేయకపోతే వారిపై చర్యలు తీసుకునేందుకు వెనకాడమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువగా తీసుకెళ్లేందుకు ఆయా శాఖల అధికారులు కషి చేయాలన్నారు. ఓడి, ఓపి, అవార్డుకు సంబంధించి అనంతపురం జిల్లాకు కాటన్, జీన్స్ ప్యాంట్ ప్రోడక్ట్ ను కేంద్ర ప్రభుత్వం కేటాయించడం జరిగిందన్నారు.కనుక జూలై 31 లోపు ఆన్లైన్ పోర్టల్ లో ప్రతిపాదనలు అప్లోడ్ చేయాలని చేనేత జౌళి శాఖ అధికారిని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా గడప గడపకు కార్యక్రమం



ఉరవకొండ, జులై 14, మనం న్యూస్ : ఉరవకొండ మండలం నింబగల్లు గ్రామంలో శుక్రవారం నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్సీపీ నాయ కులతో కలిసి ''గడప గడపకు మన ప్రభుత్వం'' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారికి ఘన స్వాగతం పలికారు. ముందుగా గ్రామంలోని భగలాముఖి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం నాలుగేళ్ళలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసిన అభివద్ధి కార్యక్రమాలను, అమలు చేస్తున్న పథకాలను వివరించారు. లబ్దిదారులకు బుక్‌లెట్‌లు పంపిణీ చేశారు.సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు చెప్పిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ప్రతి ఇంటి వద్ద ప్రజలు వారికి ఘనంగా స్వాగతం పలికారు. గతంలో తాము ఎదుర్కొన్న సమస్యలను, ఈ ప్రభుత్వంలో జరుగుతున్న మేలును వివరించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలతో తాము పొందిన లబ్ధి గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సునీత, ఎంపీటీసీ ఈశ్వర్, డైరెక్టర్ చితాంబరి,రమేష్, ఓబులేసు, శివరాజు, హనుమప్ప, రాము,నాగేంద్ర, ఈశ్వర్, గురుస్వామి, ఓబులప్ప, వెంకటేష్,మండల ప్రజాప్రతినిధులు, వైఎస్సార్సీపీ నేతలు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటరుకు ఒకే చోట ఒక ఓటు మాత్రమే నమోదు చేయాలి

- రాప్తాడు మండల తెదేపా నాయకులు విన్నపం



రాప్తాడు, జులై 14, మనం న్యూస్ : రాప్తాడు నియోజకవర్గం లోని ఊరూరా పోలింగ్ బూత్ స్థాయిలో సమగ్రమైన సర్వే నిర్వహించి ఓటరుకి ఒకే ఒకే చోట ఓటు నమోదు చేయాలని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కొండప్ప ప్రధాన కార్యదర్శి, దగ్గుపాటి శ్రీనివాసులు తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ లక్ష్మి నరసింహులు కు అర్జీ సమర్పించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ పల్లెల్లో గతంలో నివాసం ఉంటూ ప్రస్తుతం ఇతర ప్రాంతాల్లో జీవనోపాధి కోసం వలసలు వెళ్లారు. అలాంటి వారికి స్థానిక గ్రామంలోనూ వలస వెళ్లిన చోట ఓట్లు నమోదు చేశారన్నారు. ఆడబిడ్డలు వివాహాలు చేసుకుని అత్తారింటికి వెళ్లారు అలాంటివి ఆడబిడ్డలకి పుట్టిన గ్రామంలోనూ అత్తారింటిలోనూ ఓట్లు నమోదు చేశారన్నారు ఇలాంటి తప్పిదాలను గుర్తించి ఒకే చోట ఓటు ఉండేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లోని బిఎల్ఓ లతో మరోమారు సర్వే నిర్వహించి తప్పిదాలను సరి చేస్తామని తహసిల్దార్ లక్ష్మీనరసింహులు తెలుగుదేశం పార్టీ నాయకులకు వివరించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## పిల్లలు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి

- ఎస్టీ కమీషన్ సభ్యులు శంఖర్ నాయక్



కుప్పం, జూలై 14, మనం న్యూస్ : రామకుప్పం మండలం సంబంధించి జగన్ మామయ్య మీకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ పేర్కొన్నారు.శుక్రవారం సాయంత్రం జిల్లా గిరిజన సంక్షేమ మరియు సాధికారత అధికారి ఏ. మూర్తితో కలసి రామకుప్పం మండలం నందు ఉన్న ఆంధ్రప్రదేశ్ గిరి జన గురుకుల పాఠాశాలను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మామయ్య మీకు అన్ని సౌకర్యాలు



కల్పిస్తు న్నారని, మీరు ఇష్టంతో కష్ట పడి చదువుకోవాలని విద్యార్థుల కు చూచిం చారు. పేదల కు చదువే ఆస్తిని మీరు బాగా చదువుకొని మీ తల్లి తండ్రు లకు మీ పాఠశాలకు రాష్ట్రనికి మంచి పేరు తీసుకురావాలని, మీరు మంచి మార్కులతో పాస్ అయ్యి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు చూచించారు. మీ మంచి సౌకర్యాలు సదుపాయాలు కల్పి స్తుందని, మీరు బాగా సదువుకొని ఈ సమాజానికి ఉపయోగపడాలని విద్యార్థుల కు చూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్,వార్డెన్ హరినాధ్ రెడ్డి, పాఠశాలఉపాద్యాయులు, గిరిజన నాయకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## భర్త, అత్తమామలు దాడి చేస్తే పట్టించుకోరా ?

- పోలీస్ స్టేషన్ వద్ద బాధితురాలు నిరసన

మదనపల్లి, జూలై 14, మనం న్యూస్: భర్త, అత్తమామలు తమపై దాడి చేస్తే పోలీసులు పట్టించు కోవడంలేదని ఓ బాదితురాలు శుక్రవారం





రాత్రి మదనపల్లి రూరల్ పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేసింది. వేంపల్లికి చెందిన ప్రదీప్ భార్య భాగ్యలక్ష్మి23, ఆమె తల్లి కన్యాకుమారి 46 పై గురువారం సాయంత్రం వేంపల్లి లోనే తన ఇంట్లో ఉండగా భర్త అత్తమామలు మూగమడిగా దాడి చేసి కొట్టారని భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ విషయమై రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఇంతవరకు కేసు నమోదు చేయలేదని. తమపై దాడికి పాల్పడ్డ వారిపై కేసు నమోదు చేసే వరకు స్టేషన్ వదిలి పోనని చెప్పి స్టేషన్ ఎదుట బైటా యించి నిరసన వ్యక్తం చేసింది.

## పలు వార్డులలో జగనన్న సురక్ష




హిందూపురం టౌన్, జూలై 14, మనం న్యూస్ : జగనన్న సురక్ష ప్రజలకు శ్రీరామరక్ష అని నియోజకవర్గ సమన్వయకర్త దీపిక వేణు రెడ్డి అన్నారు. శుక్రవారం బోయపేట సచివాలయ పరిధిలోని 17, 19, 23, 28, 14,18,20,22 వార్డులలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారన్నారు. ప్రజలు వ్యయ ప్రయాసలు పడకుండా ప్రభుత్వ అధికారులే ప్రజల వద్దకు వచ్చి మీ సమస్యకు పరిష్కారం చూపుతారన్నారు. మీ సమస్యల వివరాలను వలంటీర్లకు, గహ సారధులకు ఇవ్వాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, తహసిల్దార్ హసీనా సుల్తానా, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ గని, వైస్ చైర్మన్ బలరాం రెడ్డి, కౌన్సిలర్లు, శివ, ఆసిఫ్, మల్లికార్జున, నాగరాజు, జయప్ప, గిరీష్, షాజియా ,జే సి ఎస్ కన్వీనర్ శివ శంకర్ రెడ్డి, నాయకులు నక్కలపల్లి శ్రీరాంరెడ్డి, రామ్మూర్తి, సచివాలయ ఉద్యోగులు, మున్సిపల్ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## తేనేటి విందులో బిజీ బిజీగా ఎమ్మెల్సీ ఇక్బాల్



హిందూపురం రూరల్, జూలై 14, మనం న్యూస్ : స్థానిక మునిసిపాలిటీ పరిధిలోని 35 వార్డు కౌన్సిలర్ మద్దన జయ రాములు, ముద్దిరెడ్డిపల్లి వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నాగభూషణ రెడ్డి, 7 వ వార్డు వైసీపీ సీనియర్ నాయకులు ఫయాజ్ ఆహ్వానం మేరకు గురువారం సాయం త్రం, శుక్రవారం వారి వారి స్వగహాలకు ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ వెళ్ళి తేనేటి విందులో పాల్గొన్నారు.ఈ కార్యక్రమములలో మునిసిపల్ చైర్ పర్సన్ ఇంద్రజ, స్థానిక కౌన్సిలర్ అయూబ్ ,నాయకులు పల్ల నరసింహులు, అమర్నాథ్, కోఆప్షన్ మెంబర్ రహమత్ ,కిరోసిన్ బాబు, సోమశేఖర్ రెడ్డి,మార్కెట్ చాంద్ భాషా, ఖలీల్, మన్సూర్ ఖాన్, ఇలియాజ్, కదిరిష్, సుగూరు వీర, చంద్ర ,డాక్టర్ ఫక్రుద్దీన్, షరీఫ్, దాదు, వంశీకష్ణ, సాయి, అశోక్, వేణు రెడ్డి, స్థానిక కౌన్సిలర్ షఫీ, నాయకులు లతీఫ్ సెట్, సోమశ, ,ఇలియాజ్, రమణ, మగూరు శివన్న,డాక్టర్ ఫక్రుద్దీన్, షరీఫ్, దాదు, హ్యూమన్ భాష , రెహమాన్, నజీర్, తదితరులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లి డిగ్రీ విద్యార్థిపై వాల్మీకిపురంలో హత్యాయత్నం




మదనపల్లి, జూలై 14, మనం న్యూస్: తంబళ్లపల్లి మండల విద్యార్థిపై వాల్మీకిపురంలో గురువారం రాత్రి ప్రత్యర్తులు హత్యాయత్నంకు పాల్పడ్డారు. తీవ్ర కలకలంరేపిన ఘటనకు సంబంధించి కుటుంబీకులు, వాల్మీకిపురం పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి.
అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లి మండలం, ముద్దలదొడ్డి దళిత వాడకు చెందిన డిగ్రీ విద్యార్థి రవి(21)ని బర్తడే పార్టీ పేరుతో రాత్రి వాల్మీకిపురంకు రవి స్నేహితులు తీసుకెళ్లి అక్కడ రైలు పట్టాలపై పైచాసికంగా దాడి చేసి హత్యయత్నంకు పాల్పడ్డారు. అనంతరం చనిపోయాడని వదిలి వెళ్లిపోయారు. శుక్రవారం ఉదయం మాట్లాడలేని స్థితిలో వున్న బాధితున్ని స్థానికులు గుర్తించి వాల్మీకిపురం పోలీసులకు సమాచారం అందించారు. స్పందించిన సీఐ సురేష్ కుమార్, ఎస్ఐ నాగేశ్వరరావు ఘటన స్థాలికి చేరుకొని బాధితున్ని వెంటనే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం డాక్టర్ల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ఘటనపై కేసు దర్యాప్తులో ఉందని పోలీసులు తెలిపారు.

## సంపద సృష్టించే సత్తా చంద్రబాబుకు ఉంది

● టి.జి భరత్






కర్నూలు సిటీ, జూలై 14, మనం న్యూస్ : రాష్ట్రంలో సంపద సష్టించే సత్తా చంద్రబాబు నాయుడుకు ఉందని కర్నూలు నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని 23 వ వార్డు శ్రీరామ్ నగర్లో ఆయన పర్యటించి ఇంటిం టికి తిరిగి ప్రజలను కలిశారు. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుకు గ్యారెం టీ కరపత్రాలు ప్రజలకు అందించి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలంటే టిడిపి గెలవాలన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో అభివద్ధి, సంక్షేమం ఉంటాయ న్నారు. టిడిపి మొదటి విడత మేనిఫెస్టోతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుం దన్నారు. కష్టాల్లో ఉన్న రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం అవసర మని భరత్ తెలిపారు. రాష్ట్రంలో సంపద సష్టించే సత్తా ఉన్న నాయ కుడు చంద్రబాబు అన్నారు. ఇక తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కర్నూల్లో అన్ని విధాల డెవలప్మెంట్ చేస్తానన్నారు. పరిశ్రమలు ఉంటే యువతకు ఉద్యోగాలు రావడంతో పాటు అన్ని వర్గాలు అభివద్ధి చెందుతాయని ప్రజలకు వివరించారు. ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యే గా తన పనితీరు చూడాలని టిజి భరత్ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ప్రజలు టిజి భరత్ తో మాట్లాడుతూ సమస్యలు చెప్పుకు న్నారు. అర్హత ఉన్నా సంక్షేమ పథకాలు అందడం లేదని చెప్పారు. డ్రైనేజి వ్యవస్థ అధ్వాన్నంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు గున్నామార్క్, అజయ్, ఉదయ్, జుబేర్, విజయ్, మధు, ముత్తు, చిన్న, అనిల్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం



ఆదోని, జూలై 14, మనం న్యూస్ : గ్రామాల్లో ప్రజలు ఎదు ర్కొంటున్న త్రాగునీటి సమస్యను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.అజయ్ బాబు ప్రభుత్వంపై మండిపడ్డారు. శుక్రవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ మండల కార్యదర్శి కల్లుబావిరాజు అధ్యక్షతన సిపిఐ మండల సమితి సమావేశం జరిగింది. ఈ సమావే శంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.అజయ్ బాబు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే.లక్ష్మిరెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్, పాల్గొని మాట్లాడారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుస రిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని, బిజెపి ప్రభుత్వం ప్రజలను పక్కదారి పట్టించడానికి ఉమ్మడి పౌరసత్వం సత్యాన్ని తీసుకొచ్చి (యుసిసి) శతి చట్టాన్నిచ్చి ప్రజలను పక్కదారి పట్టిస్తుందని,రోజు రోజు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు గ్యాస్,పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించడంలో పూర్తిగా విఫలం చెందా రని, ఇప్పటికే అనేకమంది నిరుద్యోగులు ఉద్యోగాలు లేక రోడ్డున పడుతున్నారన్నారు. రాష్ట్రంలో అతివష్టి అనావష్టి వల్ల గ్రామీణ ప్రాం తాలలో రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదు ర్కొంటు న్నారని, గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సౌకర్యం లేక ఉప్పు నీటితో కాలం గడుపుతూ అనేకమంది ప్రజలు రోగాలకు గురవుతు న్నారని ఆరోపిం చారు. సంక్షేమ పథకాలు పేరుతో ప్రజలను పక్కదోవ పట్టిస్తూ ఎన్నిక ల ప్రధాన అజెండగా పాలకవర్గాలు రాజకీయాలు చేస్తున్నా యని, భవిష్యత్తులో ప్రజా అవసరాలు తీర్చలేని ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాసం ఘాల నాయకులు మంజునాథ్, బసాపురం గోపాల్, కరెంటు ఈరన్న, రతన్ సింగ్, తమ్మి రెడ్డి, గోపాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారిపై చెత్త వేస్తే చర్యలు తప్పవు



జూపాడు బంగ్లా, జూలై 14, (మనం న్యూస్) : జూపాడుబంగ్లా మండలంలోని, కేజీ రహదారి పై చెత్తవేసి నిప్పు పెట్టకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో సుబ్రహ్మణ్యంశర్మ సిబ్బందికి సూచించారు. శుక్రవారం బన్నూరు గ్రామంలో రహదారి పక్కనే వేసిన చెత్తకు ప్పలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం నిర్మాణం జరుగుతోందని త్వరలోనే పనులు పూర్తిచేసి చెత్తను అక్కడికి తరలించి ఎరువులు తయారీ చేస్తా మన్నారు. అంతవరకు ఊరికి దూరంగా చెత్తను వేసి తడి,పొడి చెత్తను వేరు చేసి ఉంచుతామన్నారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న నాడు నేడు పనులను పరిశీలించారు నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి ప్రతి ఒక్క చిన్నారికి పౌష్టిక ఆహారం అందేలా చూడాలని అంగన్వాడి సిబ్బందికి సూచించారు.

### ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలను నిర్దేశించిన

# గడువులోగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టండి

కర్నూలు సిటీ, జూలై 14, మనం న్యూస్ : ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల పురోగతి, ఆరోగ్యం, విద్య, ఆడుదాం ఆంధ్ర తదితర అంశాలపై అన్ని జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.జవహర్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ పంచాయతీ రాజ్ కు సంబంధించి ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలకు సంబంధించిన పనులను ఇచ్చిన గడువు లోపు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో త్వరిత గతిన పనులు చేయించేలా చూడాలని అన్ని జిల్లా కలెక్టర్లను ఆదేశించా రు. పూర్తైన భవనాలలో గ్రామ సచివాలయాలు అయితే ఎంపిడిఓ లకు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ లు అయితే పిహెచ్సి లోని మెడికల్ ఆఫీసర్ కు, రైతు భరోసా కేంద్రాలు అయితే మండల వ్యవసాయ శాఖ అధికారులకు అప్పగించాలని వారికి అప్పగించిన తర్వాత వారి నుండి హ్యాండెడ్ ఓవర్ సర్టిఫికెట్ తప్పకుండా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ లకు సూచిం చారు. 'ఒక జిల్లా-ఒక ఉత్పత్తి' విధానంలో ప్రతి జిల్లా నుండి కనీసం ఒక ముఖ్యమైన ఉత్పత్తిని గుర్తించి అందుకు సంబంధించిన డాక్యు మెంటరీ తయారు చేసి పంపించమని చెప్పడం జరిగిందని అయితే కొన్ని జిల్లాలు ఇంకా పంపించలేదని పెండింగ్లో ఉన్న జిల్లాలు కూడా వారి జిల్లాలో ఒక ముఖ్యమైన ఉత్పత్తిని గుర్తించి సంబంధించిన డాక్యు మెంటరీ తయారు చేసి త్వరితగతిన పంపించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సుస్థిర అభివద్ధి లక్ష్య సాధనలో భాగంగా గర్భిణీ స్త్రీలు రక్తహీనతతో బాధపడకుండా తగిన చర్యలు తీసుకోవడంతో పాటు వారికి నాణ్యమైన రేషన్ అందేలా చర్య లు తీసుకోవాలన్నారు. ఆరు సంవత్సరాల వయసు లోపు బరువు తక్కు వ ఉన్న పిల్లలు, స్టంటేడ్ పిల్లలు అంగన్వాడి కేంద్రాలకు వచ్చి పోషకా



హారం తీసుకోకుండా ఉన్నట్లయితే అటువంటి వారి ఇంటికి ఆశ వర్క ర్లు, ఎఎన్ఎమ్లు, అంగన్వాడి హెల్పర్లు, మహిళా పోలీస్ వెళ్లి ఆ పిల్లవా డిని అంగన్వాడీ కేంద్రానికి తీసుకొని వచ్చేలా చర్యలు తీసుకో వాలని కలెక్టర్లకు సూచించారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ, వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ ప్లస్ పథకాల కింద గర్భిణులు, బాలింతలకు టేక్ మే రేషన్ కిట్లు ఆగస్టు ఒకటవ తేదీ నుండి పంపిణీ చేయబోతున్నామని అందు కు సంబంధించిన కిట్లు నాణ్యతతో ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ల ను ఆదేశించారు. ఆడుదాం ఆంధ్రాకు సంబంధించి అక్టోబరు నుండి సచివాలయాల వారీగా క్రికెట్, వాలీ బాల్, కబడ్డీ, కోకో, బ్యాడ్మింటన్ పోటీలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్నారు. ఈ క్రీడలలో పాల్గొన డానికి 17 సంవత్సరాల పైబడి ఉండాలని, ఈ క్రీడలను గ్రామ/ వార్డు సచివాలయం, మండలాలు, నియోజకవర్గాలు, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఐదు విభాగాలుగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రీడలను 46 రోజుల వరకు నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు. అక్టోబర్ మాసంలో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. వైద్యానికి సంబంధించి నాన్ కమ్యూనికబుల్ డిసీజ్ సర్వేలో పురోగతి సాధించాలన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కి సంబం ధించి స్క్రీనింగ్ చేసి రక్తహీనతతో ఉన్న గర్భవతులను గుర్తించిన తర్వా త వారికి తగిన ట్రీట్మెంట్ ఫ్యామిలీ డాక్టర్స్ ఇచ్చే విధంగా చర్యలు తీసు కోవడంతో పాటు పెండింగ్లో ఉన్న స్క్రీనింగ్ కేసు లను కూడా ఈ నెల చివరినాటికి పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుప త్రుల అభివద్ధికి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరి గిందని ప్రభు త్వ ఆసుపత్రి నందు గర్భవతుల డెలివరీ శాతాన్ని పెంచే విధంగా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అర్బన్ ప్రాంతాల నుండి డెంగ్యూ కేసులు నమోదు అవుతున్నాయని అందుకు తగిన చర్యలు తీసుకోవ డంతో పాటు ఏఎన్ఎమ్ లు నీటి నిల్వ ఉన్న ప్రదేశా లు శాని టేషన్ సరిగ్గా లేని ప్రదేశాలను ఫోటోలు తీసి వెక్టార్ కంట్రోల్ హైజిన్ యాప్ నందు అప్లోడ్ చేసిన వాటిని పంచాయతీ సెక్రటరీలు, మున్సిపల్ అధికా రులు త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాల న్నారు. నాడు నేడు కింద నిర్మిస్తున్న పీహెచ్సీ సెంటర్లను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. యుపిహెచ్సి సెంటర్లను ఆగస్టు 15 నాటికి పూర్తి చేయా లన్నారు. ఎన్హెచ్ఎం నియామకాలపై ప్రత్యేక దష్టి సారించాలన్నా రు. విద్యా శాఖకి సంబంధించి వాలంటీర్ల ద్వారా 5 నుండి 18 ఏళ్ల విద్యా ర్థుల సర్వేని నాణ్యతతో చేయించే విధంగా చర్యలు తీసుకోవ డంతో పాటు ఈ ప్రక్రియ బుధవారం నాటికి పూర్తి చేయిం చాలని కలెక్టర్లను ఆదేశించారు. సిస్టం డ్రాప్ ఔట్ పిల్లలను, స్కూల్ డ్రాప్ ఔట్ పిల్లలను గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. నాడు నేడు క్రింద చేపడుతున్న అదనపు తరగ తి గదుల పనులను, పెయింటింగ్, త్రాగు నీరు, చిన్న చిన్న మరమ్మ తుల పను లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రత్యేక అధికారులు ఏదైనా పాఠశాలను తనిఖీ చేస్తున్న సమయంలో తగిన ఫర్నిచర్ లేకపోతే అటువంటి సమస్యను తమ దష్టికి తీసుకొని వస్తే అటువంటి సమస్యలు లేకుండా పరిష్కరిస్తామన్నారు. వీడియో కాన్ఫ రెన్స్లో జిల్లా కలెక్టర్ డా.జి.సజన, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### సమగ్ర అభివృద్ధికై సీపీఎం పార్టీ తలపెట్టిన

## మహాపాదయాత్రలో భాగస్వాములు కండి




● పి.నిర్మల

కర్నూలు సిటీ, జూలై 14, మనం న్యూస్ : కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని నరసింహారెడ్డి నగర్లో కర్నూలు నగర, జిల్లా సమగ్ర అభివద్ధి కై సిపిఎం పార్టీ కర్నూలు న్యూ సిటీ కమిటీ ఆధ్వర్యంలో పాదయాత్రలను సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి.నిర్మల ప్రారంభించడం జరిగింది ఈ పాదయాత్రకు నగర కమిటీ సభ్యులు ఎస్ .మహమ్మద్ రఫీ అధ్యక్షత వహించారు. నరసింహారెడ్డి నగర్, అశోక్ నగర్, శ్రీనగర్ కాలనీ, చైతన్య నగర్, నీలం రాజశేఖర్ రెడ్డి నగర్, శ్రీకష్ణ కాలనీ, లేబర్ కాలనీ, టీచర్స్ కాలనీ, అజముద్దీన్ నగర్, భగత్ సింగ్ నగర్ మీదుగా ఈ పాదయాత్ర కొనసాగింది పలు కాలనీలలో పాద యాత్రకు హాజరైన సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పి. నిర్మల. న్యూ సిటీ కార్యదర్శి టి. రాముడు, మాట్లాడుతూ కర్నూలు నగరంలో జనాభా రోజు రోజుకు పెరిగిపోతుందని, జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పిం చడంలో నగరపాలక సంస్థ వైపల్యం చెం దిందని అన్నారు నరసింహారెడ్డి నగర్లో గత రెండు సంవత్సరాల కిందట కేసి కెనాల్ బండు పైన సీసీ రోడ్లు వేస్తామని ఇళ్లను మహిళల మరుగుదొడ్లను కూల్చివేసి నేటికీ పట్టించుకునే పరిస్థితి లేదని విమ ర్శించారు మరుగుదొడ్లు లేక మహిళలు అనేక ఇబ్బందులు పడుతు న్నారని అన్నారు. తక్షణమే సమస్యను పరిష్క రించాలని డిమాండ్ చేశారు. డ్రైనేజీ కాలువలలో సిల్ట్ పేరుకుపోయి చిన్న వర్షం వచ్చిం దంటే చాలు నరసింహారెడ్డినగర్ రైల్వే బ్రిడ్జి దగ్గర అశోక్ నగర్ నుండి భగత్ సింగ్ నగర్ వరకు ఉండే మెయిన్ రోడ్డులో డ్రైనేజీ నీరు మొత్తం రోడ్లపై చేరుతుందని అన్నారు అశోక్ నగర్ నుండి భగత్ సింగ్ నగర్ మీదుగా బాలాజీ నగర్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాం డ్ చేశారు గత 15 సంవత్సరాలుగా ఈ కాలనీలలో పేదల సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని అన్నారు పేదలు ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయల రుణం ఇవ్వాలని డిమాండ్ చేశారు, ఈ వార్డులలో ఉన్న టీచర్స్ కాలనీ పార్క్ ను పట్టించుకునే నాధుడే లేడని విమర్శిం చారు స్వచ్ఛ కర్నూల్, గ్రీన్ సిటీ అంటూ ప్రచారం చేసుకుంటు న్నారు తప్ప స్వచ్ఛ కర్నూలుగా మార్చడం కోసం కషి లేదని విమర్శిం చారు రాష్ట్రం లోనే అత్యధికగా వెనకబడ్డ కర్నూలు జిల్లా అభివద్ధి కోసం పదివేల కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు పూర్తిచేయాలని కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు నగర జిల్లా సమగ్ర అభివద్ధి కోసం సిపిఎం పార్టీ జూన్ 26 నుండి 31 వరకు ఆదోని నుండి కర్నూలు వరకు చేస్తున్న మహా పాద యాత్రలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని అన్నారు సిపిఎం పార్టీ న్యూ సిటీ కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కే. సుధాకరప్ప ఆర్ .నరసిం హులు మాట్లా డుతూ కర్నూలు నగరంలో త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం రెండో సమర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మించాలని, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఎయిమ్స్ తరహాలో అభివద్ధి చేయాలని నగరంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం ఫ్లైఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలని డిమాండ్ చేశారు సిపిఎం పార్టీ నగర నాయకులు కే. అరుణ.జెయండి.ఉస్మాన్, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి ఎస్ .హుస్సేన్ భాష. కెవిపిఎస్ నగర కార్యదర్శి ఎం. భాస్కర్. ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె .ప్రభాకర్ ఉపన్య సించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు యం.రాజశేఖర్, పిఎస్. సుజాత. టి. బాల లక్ష్మి. శాంతమ్మ, శంకరమ్మ, సావిత్రి, సి.శేషా ద్రి, శ్రీనివాసులు, బి.గోపాల్, ప్రసాద్, గౌస్, అల్లావుద్దీన్, పార్టీ ప్రజా సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## రజకులకు రాజ్యాంగంలోని హక్కులు కల్పించాలి



నంద్యాల ప్రతినిధి, జూలై 14, మనం న్యూస్ : రాష్ట్రంలో రజకులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారం రాజ్యాంగ హక్కులు కల్పించాలని ఏపీ రజక ఎస్సీ సాధన చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు నందవరం శ్రీనివాసులు నంద్యాల లో కోరారు. నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గం లోని కొండాపురం మండలంలో జరిగిన యువ గళం పాదయాత్రలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ బాబుకు ఏపీ రజక ఎస్సీ సాధన చైతన్య సమితి ఆధ్వర్యంలో వినతి వినతి పత్రం అందజేశారు. అనంతరం నంద్యాలలో ఏపీ రజక ఎస్సీ సాధన చైతన్య సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు నందవరం శ్రీనివాసులు రజక మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రజకులకు విద్యా, ఉద్యోగ, రాజకీ యాలలో భారత రాజ్యాంగ నిర్మాత రచించిన రాజ్యాంగ హక్కులను కల్పించాలని కోరారు. అదేవిదంగా తర తరాల నుండి రజక సామాజిక వర్గానికి రాజకీయాయ పార్టీలు తీరని ద్రోహం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసారు. నంద్యాల జిల్లా పరిధిలోని కరిమద్దెల, నట్ల కొత్తూరు, దాడులు, గ్రామ బహిష్కరణలు జరిగినప్పటికీ పాలకులు చోద్యం చూస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా, బీసీల లో మూడు సామాజిక వర్గాలకు మాత్రమే రాజకీయంగా ప్రాధా న్యత కల్పిస్తున్నారు కానీ ఇప్పటి వరకు, రాష్ట్రంలో రజకులకు కనీసం 5%శాతం కూడా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జిల్లా పరిషత్, మున్సిపల్ చైర్మన్, మండలి చైర్మన్, కౌన్సిలర్,సర్పంచులు షీట్లు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. ప్రస్తుతం అధికారంలో వున్న వైసీపీ ప్రభుత్వం పనికిరాని రజక కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి,గడిచిన మూడు సంత్సరాల కాలంలో ఒక్క రూపాయి నిధులను కేటాయించకుండా రజకులను మోసం చేసిందని విమర్శించారు. కేంద్రంలో వున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీ లు గాని, రాష్ట్రంలో టీడీపీ, వైసీపీ పార్టీలు గాని రజకులకు ఎన్నికలలో ఓట్ల కోసం ఎంగిలి మెతుకులు విసిరివేసినట్లుగా క్వాటర్ సీసాలు, బిర్యా నీకి పరిమితం చేయడమేకాకుండా మీకు ఇస్త్రీ పెట్టెలు, దోబీ ఘాట్లు ఇస్తామని మాయమాటలు చెప్పి ఓట్లు దండుకొని, అధికారంలోకి వచ్చినా తరువాత '' ఏటి అవతల యంగన్న, ఏటి ఇవతల పింగన్న '' అన్న సామెతగా రాజకీయ పార్టీలు వ్యవరిస్తున్న తీరును చూస్తుంటే నియంత పాలనను కొనసాగిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ అయిన విద్యా, ఉద్యోగ, రాజకీయ,ఆర్థిక రంగాలలో రజకులకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగములోని హక్కులను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు కిరణ్ కుమార్ రజక, రత్నమయ్య, ఆంజనేయులు, యన్. శ్రీనివాసులు,కొత్తపల్లె నారాయణ, పుల్లయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## పొలం డాక్యుమెంట్ మిస్సింగ్

ఎమ్మిగనూరు, జులై 14, మనం న్యూస్ : మండల పరిధిలోని ఏనుగుబాల గ్రామానికి చెందిన కురువ శంకరమ్మ కు చెందిన పొలం డాక్యుమెంటు తప్పిపోయింది. బాధితుడు కురువ సోమన్న తెలిపిన వివరాల మేరకు గురువారం బ్యాంకు పని నిమిత్తం సోమన్న సర్వేనెంబర్ 109/సి లోని 4ఎకరాలకు చెందిన పొలం లింకు డాక్యుమెంటు నెంబర్ 1773/2007ను తన మోటారు సైకిళ్ళు పెట్టుకుని ఎమ్మిగనూరు పట్టణా నికి వస్తున్నారు. అయితే మోటారు సైకిల్ లో ఉన్న పొలం డాక్యుమెంటు రోడ్డు మార్గంలో పడి పోయిందన్నారు. పసుపుపచ్చ కవర్లో డాక్యుమెంట్లు పెట్టామని ఎవరికైనా లభిస్తే తమకు సమాచారం అందజేయాలని ఆయన కోరారు. వివరాలకు సెల్ 9912804708 కు సంప్రదించాలని ఆయన కోరారు.

## గడప గడపలో నవరత్నాల వెలుగులు



ఎమ్మిగనూరు, జులై 14, మనం న్యూస్ : పట్టణంలోని ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, ఆదేశాల మేరకు పట్టణంలోని 22వ వార్డు సచివాలయం నందు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో ప్రతి గడపలో నవరత్నాల వెలుగులు విరజిల్లుతు న్నాయని నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. 22వ వార్డు గాంధీ నగర్ లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం వారికి అందిస్తున్న పథకాలను, వాటి ద్వారా పొందిన లబ్ధిని వివరించారు. ప్రజా సమస్యలు తెలుసు కుని వేంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశిం చారు. ఎర్రకోట జగనన్న మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం జగనన్న సచివాలయ వలంటీర్ వ్యవస్థ లను ప్రారంభించి ప్రజల గుమ్మం వద్దకే ప్రభుత్వ పథకాలను అంది స్తున్నారన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి అందిన సమస్యలు, విన్నపాలను వెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం అన్ని వార్డుల్లో ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి సహకారంతో అభివద్ధి పనులు వేగవం తంగా జరుగుతున్నాయని తెలిపారు. పట్టణంలో సీసీ రోడ్డు, డ్రైనేజీల నిర్మాణానికి తగిన ప్రణాళికతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్, పార్టీ నాయకులు, చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ఇన్ ఛార్జ్ లు, మున్సిపల్ అధికారులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలెంటర్లు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



మంత్రాలయం, జులై 14, మనం న్యూస్ : సైబర్ నేరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రాలయం ఎస్ఐ వేణుగోపాల్ రాజ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కల్లుదేవకుంటు గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామం లో అను మానస్పద వ్యక్తులు కనబడితే వెంటనే పోలీసులకు సమా చారం ఇవ్వాలన్నారు. బాల్యవివాహాలను ప్రతి ఒక్కరు అరిక ట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పోలీసు సిబ్బందిలు ఉన్నారు.

## డాక్టర్ శంకర్ శర్మ ఆర్థిక సహాయంతో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

కర్నూలు, జూలై 14, మనం న్యూస్ : స్థానిక బుధవారం పేటలోని ఆదరణ డే కేర్ సెంటర్ నందు వద్ధులకు డాక్టర్ శంకర్ శర్మ గారి హార్ధిక సాయంతో దుప్పట్లు వారి చేతుల మీదుగా అభివద్ధిలకు అందించారు ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ శర్మ గారు మాట్లాడుతూ సీజన్లో మార్పులు వస్తున్నాయి కాబట్టి నిరుపేదలైన వద్ధులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకో వాలన్నారు అలాగే వదులు చర్మానికి కొబ్బరి నూనెతో ఉదయం రాత్రి కొద్దిగా రాసుకొని ఉంటే చర్మం పొడిగా ఉంటుం దన్నారు. వారి పట్ల కొద్దిగా ప్రేమ ఆదరణ చూపిస్తూ చేతనయి నంత సహాయం అందిస్తారని ఇలాంటి కార్యక్రమాలు నేను చేస్తున్నాను వద్ధులకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పు డూ ఉంటా యని నా శక్తి కొలది కొద్దో గొప్పో సమాజానికి సహాయం చేస్తే కార్యక్రమాలు కాబట్టి తోటి ప్రజలకు చేతనైనంత సహాయం చేయాలని నా కోరిక ఈ సంస్థను నడుపు తున్న రంజిత్ కుమార్ను అభినందిస్తున్నాను కార్యక్రమంలో సమస్త ప్రెసిడెంట్ రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





## క్రికెట్ ప్రపంచం మెచ్చిన

# ఆ ఆటకు నాలుగేళ్లు!

హైదరాబాద్: ఉత్కంఠకు కూడా ఊపిరి అందలేదు.. ఆ ఆటను చూసి..! అద్భుతానికి కూడా ఆలోచన తట్టలేదు నాటి పోరాటాన్ని చూసి.. అద్యాంతం థ్రిల్లింగ్ మూవీని తలపించిన ఆ మ్యాచ్లో ఒక్కో బంతి.. ఒక్కో గుండెను తట్టి లేపింది. ఒక్కొక్క పరుగు.. భావోద్వేగాన్ని మెలివేసింది. ఒక్కో ప్రార్థన.. ఒక్కో దైవాన్ని మేలుకొలిపింది. నాలుగున్నర దశాబ్దల కల... ఏడున్నర గంటల్లో తేలకపోయినా.. నాలుగున్నర నిమిషాల మహా సంగ్రామంలో మెరిసి మురిసింది. హృదయంతరాల్లో గూడుకట్టుకుపోయిన తీరని వేదన.. అర సెకన్లో తేలిపోయింది. మెట్టినింట నలుగురు మెచ్చిన ఆట.. పుట్టింటికి తొలి విశ్వ కానుక అందించింది.

### తొలిసారి జగ్గజేతగా నిలిచిన ఇంగ్లండ్..

### విశ్వవిజేతల సరసన ఠీవీగా కూర్చుంది

మెగాటోర్నీ చరిత్రలోనే తొలిసారి సూపర్ ఓవర్కు దారి తీసిన నాటి ఫైనల్ మ్యాచ్కు అప్పుడే నాలుగేళ్లు పూర్తి అయ్యింది. సరిగ్గా నాలుగేళ్ల క్రితం(2019, జూలై 14) ఇదే రోజు యావత్ క్రికెట్ ప్రపంచానికి కనీవినీ ఎరగని రీతీలో కావాల్సిన మజా లభించింది. క్రికెట్ మక్కా లారడ్స్ మైదానం వేదికగా జరిగిన నాటి మ్యాచ్లో ఎన్నో మలుపులు.. మరెన్నో భావోద్వేగాలు మిళితమయ్యాయి. నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా క్రికెటర్లు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా నాటి థ్రిల్లర్ మ్యాచ్ను స్మరించుకుంటున్నారు. కొందరు అడ్డదారిలో ఇంగ్లండ్ విజయం సాధించిందని చీదరించుకుం టున్నారు. మ్యాచ్ టై..:నాటి ఫైనల్లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 241 పరుగులు చేసింది. అనంతరం ఛేజింగ్కు దిగిన ఇంగ్లండ్.. బెన్ స్టోక్స్(84 నాటౌట్) అజేయ పోరాటంతో నిర్ణీత 50 ఓవర్లలో సరిగ్గా 241 పరుగులకే ఆలౌటైంది. దీంతో మ్యాచ్ టై అయి సూపర్ ఓవర్కు దారితీసింది. ఇక సూపర్ ఓవర్లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 15 పరుగులు చేయగా.. న్యూజిలాండ్ కూడా 15 పరుగులే చేసింది. కానీ అసంబద్ధమైన బౌండరీల నిబంధన ఆధారంగా ఇంగ్లండ్ విజేతగా నిలిచింది.

ఇంగ్లండ్కు కలిసొచ్చిన అదృష్టం.... ఈ మ్యాచ్లో ఇంగ్లండ్కు అదృష్టం బాగా కలిసిరాగా.. న్యూజిలాండ్కు మాత్రం దురదృష్టం వెంటాడింది. 49 ఓవర్ బెన్ స్టోక్స్ ఇచ్చిన సునాయస క్యాచ్ను అందుకున్న ట్రెంట్ బౌల్ట్ బౌండరీ లైన్ను తొక్కడం కివీస్ కొంపముంచింది. దాంతో ఔట్ కాస్త సిక్స్గా మారింది.

ఇక చివరి ఓవర్లో హైడ్రామా చోటు చేసుకుంది. ఇంగ్లండ్ విజయానికి 4 బంతుల్లో 15 పరుగులు కావాల్సిన సమయంలో అంపైర్ల తప్పిదం ఇంగ్లండ్కు కలిసొచ్చింది. బౌల్ట్ వేసిన నాలుగో బంతిని డీప్ మిడ్ వికెట్ మీదుగా స్టోక్స్ షాట్ ఆడగా.. అక్కడే ఫీల్డింగ్ చేస్తున్న మార్టిన్ గప్టిల్ బంతిని అందుకొని వికెట్లకు త్రో విసిరాడు. అది కాస్త పరుగు పూర్తి చేసిన స్టోక్స్ బ్యాట్కు తగిలి బౌండరీకి వెళ్లింది. అప్పటికే స్టోక్స్ రెండు పరుగులు తీయడం.. బౌండరీ ద్వారా 4 రన్స్ రావడంతో అంపైర్లు 6 పరుగులని ప్రకటించారు. దీంతో విజయ సమీకరణం 2 బంతుల్లో 3 పరుగులైంది. అనంతరం ఇంగ్లండ్ బ్యాటర్లు రెండు బంతుల్లో 2 పరుగులు తీసి రనౌటయ్యారు.

తొండాటతో గెలిచారు.... ఇరు జట్లు ఆఖరి క్షణం వరకు సమఉజ్జీలుగా పోరాడి సమంగా నిలిచినా.. బౌండరీల కౌంట్ ద్వారా ఫలితాన్ని తేల్చడం చాలా మంది అభిమానులకు నచ్చలేదు. దీంతో ఈ బౌండరీల నిబంధనపై పెను దుమారం రేగింది. అలాగే బ్యాట్ తగిలి బౌండరీ వెళ్లిన దానికి 6 పరుగులు ఇవ్వడం కూడా క్రీడా స్ఫూర్తి విరుద్ధమనే విమర్శలు వినిపించాయి. అంతేకాకుండా నిబంధనల ప్రకారం ఐదు పరుగులే ఇవ్వాలని, అంపైర్లు ఉద్రిక్తతలను తట్టుకోలేక తప్పిదం చేశారని స్పష్టమైంది. తీవ్ర విమర్శల నేపథ్యంలో ఐసీసీ బౌండ రీల కౌంట్ నిబంధనను తొలగించింది. ఇక ఇంగ్లండ్ ప్రపంచకప్ గెలుచుకున్నా.. న్యూజిలాండ్ మాత్రం అభిమానుల మనసులను గెలుచుకుంది. అంత జరిగినా ఎలాంటి భావోద్వేగాలను ప్రదర్శించకుండా న్యూజిలాండ్ క్రీడా స్ఫూర్తికి సరైన ఉదహారణగా నిలిచింది. ఇలా అనేక విమర్శలు.. భావోద్వేగాలతో థ్రిల్లింగ్ సినిమాను తలపించిన ఈ మ్యాచ్ క్రికెట్ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచిపోయింది.! అయితే తొండాటతో ప్రపంచకప్ గెలుచుకుందనే అపవాదును మాత్రం ఇంగ్లండ్ మూటగట్టుకుంది.

# బీసీసీఐపై కాసుల వర్షం..

## ఐసీసీ నుంచి ఏటా వేల కోట్ల ఆదాయం సమకూరనుంది



భారత క్రికెట్ నియంత్రణా మండలిపై కాసుల వర్షం కురియనుంది. ప్రపంచంలోనే అత్యంత ధనిక బోర్డుగా గుర్తింపు సాధించిన బీసీసీఐకి ఇకపై ఏటా అంతర్జాతీయ క్రికెట్ మండలి నుంచి పెద్ద మొత్తంలో ఆదాయం సమకూరనుంది. ఐసీసీ నుంచి వచ్చే ఆదాయంలో బీసీసీఐ వాటా 72 శాతం పెరగడమే అందుకు కారణం. దీంతో ఏడాదికి 231 మిలియన్ల డాలర్లు (సుమారు రూ. 2,000 కోట్లు) భారత బోర్డు అందుకోనుంది. ఇటీవల డర్బన్ వేదికగా జరిగిన ఐసీసీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. కొత్త రెవెన్యూ మోడల్ ప్రకారం ప్రతి ఏడాది ఐసీసీ నుంచి 38.5 శాతం వాటా బీసీసీఐకి దక్కనుంది. గతంలో భారత్కు 22.4 శాతం వాటా మాత్రమే ముట్టేది. అయితే.. తమకు భారీగా ఆదాయాన్ని సమకూర్చి పెడుతున్న బీసీసీఐకి తిరిగి అదే స్థాయిలో డబ్బులు ఇవ్వాలని ఐసీసీ అనుకుంది. ఈ అంశంపై గత కొంతకాలంగా చర్చించిన ఐసీసీ పెద్దలు కీలక నిర్ణయంతో బీసీసీఐ వాటాను అమాంతం పెంచారు. ఐసీసీ నిర్ణయంపై భారత క్రికెట్ బోర్డు సెక్రటరీ జై షా హర్షం వ్యక్తం చేశాడు. 'దక్షిణాఫ్రికాలో జరిగిన ఐసీసీ సర్వసభ్య సమావేశంలో కొత్త రెవెన్యూ విధానానికి ఆమోద ముద్ర లభించింది. దీంతో ఇప్పటి వరకు ఐసీసీ ఆదాయంలో 22.4 శాతం వాటా దక్కించుకుంటున్న భారత్.. ఇకపై 38.5 శాతం అందుకోనుంది. దీంతో 72 శాతం ఆదాయం పెరిగినట్లైంది. ఇదంతా సమిష్టి కృషితోనే సాధ్యమైంది' అని జై షా పేర్కొన్నాడు. ఈ నిధులను క్రీడను మరింత విస్తృత పరిచేందుకు వినియోగించనున్నట్లు ఆయన రాష్ట్ర క్రికెట్ సంఘాలకు తెలిపారు.

# భారత జట్టు దక్షిణాఫ్రికా పర్యటన ఖరారు..




### తొలి మ్యాచ్ ఎప్పుడంటే..?

వెస్టిండీస్ పర్యటనలో ఉన్న భారత జట్టు త్వరలోనే దక్షిణాఫ్రికా గడ్డపై కాలుమోపనుంది. అవును.. టీమిండియా, దక్షిణాఫ్రికా పర్యటన ఖరారైంది. భారత క్రికెట్ బోర్డు, దక్షిణాఫ్రికా క్రికెట్ బోర్డులు ఈరోజు షెడ్యూల్ విడుదల చేశాయి. సఫారీ గడ్డపై టీమిండియా 3 టీ20లు, 3 వన్డేలు, రెండు టెస్టుల సిరీస్ ఆడనుంది.టీ 20 మ్యాచ్తో సిరీస్ ప్రారంభం కానుంది. ఇరుజట్ల మధ్య డర్బన్ వేదికగా డిసెంబర్ 10న తొలి టీ20 మ్యాచ్ జరగనుంది. వెస్టిండీస్ పర్యటన ముగియగానే టీమిండియా దక్షిణాఫ్రికాకు బయలుదేరనుంది. ఆలోపు బీసీసీఐ పర్యటనకు ఎంపికైన ఆటగాళ్ల పేర్లను వెల్లడించనుంది.టీ 20 సిరీస్ : మొదటి టీ20 డిసెంబర్ 10న డర్బన్ వేదికగా జరనుంది. రెండో టీ20 డిసెంబర్ 12న కెబెర్హా స్టేడియంలో, మూడో టీ20 మ్యాచ్ డిసెంబర్ 14న జొహన్నెస్బర్గ్లో జరగనున్నాయి.వన్డే సిరీస్ : డిసెంబర్ 17 జొహన్నెస్బర్గ్లో మొదటి వన్డే మ్యాచ్తో మూడు వన్డేల సిరీస్ మొదలవ్వనుంది. డిసెంబర్ 19 రెండో వన్డే, డిసెంబర్ 21న భారత్, సఫారీ జట్లు మూడో వన్డేలో తలపడనున్నాయి.టెస్టు సిరీస్ : భారత్, దక్షిణాఫ్రికా జట్లు డిసెంబర్ 26 నుంచి డిసెంబర్ 30 వరకు సెంచూరియన్లో మొదటి టెస్టు ఆడనున్నాయి. రెండో టెస్టు జనవరి 3 నుంచి జనవరి 7వ తేదీ వరకు కేప్ టౌన్లో జరగనుంది.



# చాలా హ్యాపీగా ఉంది..

## బేబి హీరో హీరోయిన్లతో విజయ్ దేవరకొండ

టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ సోదరుడు ఆనంద్ దేవరకొండ , వైష్ణవి చైతన్య హీరో హీరో యిన్లుగా నటించిన చిత్రం బేబి . హృదయ కాలేయం ఫేం సాయిరాజేశ్ డైరెక్ట్ చేశాడు. ట్రయాంగిల్ లవ్ స్టోరీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రంలో విరాజ్ అశ్విన్ కీలక పాత్రలో నటించాడు. మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న బేబి నేడు థియేటర్లలోకి వచ్చేసింది. టీజర్, ట్రైలర్, పాటలు.. ఇలా అన్ని సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేసినట్టుగానే బేబి బాక్సాఫీస్ వద్ద మంచి టాక్తో స్క్రీనింగ్ అవుతోంది. విజయ్ దేవరకొండ తమ్ముడు ఆనంద్ దేవరకొండ, హీరోయిన్ వైష్ణవి చైతన్యను హ్యాపీ మూడ్లో హగ్ చేసుకున్న స్టిల్ను ట్విట్టర్లో షేర్ చేస్తూ.. నేను చాలా సంతోషంగా ఉన్నా. ఈ బేబీస్ (ఆనంద్, వైష్ణవి చైతన్య) బాగా నటించారు. సినిమా ప్రభావం చాలా ఉంది. నిన్న రాత్రి ప్రీమియర్ షోలో మేమంతా ఏడుస్తూ షోను షురూ చేసి.. ఆ తర్వాత థియేటర్ అంతా కడుపుబ్బా నవ్వులతో నిండిపోయింది.. అని ట్వీట్ చేశాడు. ఇప్పుడీ ఫొటోలు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. ఆనంద్ దేవర కొండ, వైష్ణవి చైతన్య మధ్య చిన్న నాటి ప్రేమ, ఆ తర్వాత వైష్ణవి కాలేజ్ స్టడీస్ కోసం టౌన్కు రావడం, అక్కడ విరాజ్ అశ్విన్ పరిచయం కావడం.. ఆ తర్వాత ముగ్గురు మధ్య ఎలాంటి ట్రయాంగిల్ లవ్ ట్రాక్ నడిచిందనే నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు ట్రైలర్తో డైరెక్టర్ సాయిరాజేశ్ హింట్ ఇచ్చేసి.. సినిమాపై క్యూరియాసిటీ పెంచడంలో సక్సెస్ అయ్యాడని అంటున్నారు. సినీ జనాలు. చాలా కాలం తర్వాత ఫ్రెష్ ఫీల్ అందించేలా సాగే ఈ నవతరం ట్రయాంగిల్ ప్రేమకథను చాలా మంది ఎంజాయ్ చేస్తున్నారని ట్రేడ్ సర్కిల్ టాక్.

# హాట్ లుక్‌లో కియారా..

## నెవ్వర్ బిఫోర్..!

కియారా అద్వాణీ పేరుకు బాలీవుడ్ హీరోయిన్ అయినా టాలీవుడ్ జనాలకు పరిచయమే. మహేష్ భరత్ అనే నేను సినిమాతో తొలిసారి తెలుగు తెరకు పరిచయం అయ్యింది. ఆ తర్వాత వెంటనే వినయ విధేయ రామ లోనూ ఛాన్స్ దక్కించుకుంది. ఈ రెండు సినిమాల్లో వరసగా ఛాన్సులు దక్కించుకోవడంతో టాలీవుడ్‌లో ఇక పాగా వేసినట్లే అని అందరూ అనుకున్నారు. కానీ వినయ విధేయ రామ ఫ్లాప్ తో టాలీవుడ్‌లో మళ్లీ కనిపించలేదు. చాలా గ్యాప్ తర్వాత మళ్లీ రామ్ చరణ్ గేమ్ ఛేంజర్‌లో ఛాన్స్ దక్కించుకుంది. ఈ మూవీ షూటింగ్ చివరి దశలో ఉంది ఈ సినిమాపై కియారాతో పాటు ఫ్యాన్స్ కూడా చాలా అంచనాలు పెట్టుకున్నారు. అయితే తాను షూటింగ్స్‌లో ఎంత బిజీగా ఉన్నా సోషల్ మీడియాలోనూ అంతే చురుకుగా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా బ్లాక్ అవుట్ ఫిట్‌లో వ్వా అనిపించింది. ఇప్పటి వరకు కియారా చాలా సార్లు గ్లామర్ ఫోజులతో ఆకట్టుకుంది. కానీ ఈ ఫోటో మాత్రం నెక్స్ట్ లెవల్ అనిపించేలా ఉంది. నెవ్వర్ బిఫోర్ ఎవర్ ఆఫ్టర్‌లా అనిపించడం విశేషం. ఈ హాట్‌నెస్ తట్టుకోవడం మా వల్ల కాదు అంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తుండటం విశేషం.




మనం సినిమా




# పవన్ కెరీర్ బెస్ట్‌గా నిలవనున్న ఓజి?

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా ప్రస్తుతం రూపొందుతున్న సినిమాల్లో భారీ యాక్షన్ తో కూడిన గ్యాంగ్ స్టర్ డ్రామా మూవీ ఓజి కూడా ఒకటి. తొలిసారిగా పవన్ కి జోడీగా ప్రియాంక మోహన్ నటిస్తున్న మూవీని ఆర్ఆర్ఆర్ నిర్మాత దానయ్య భారీ వ్యయంతో నిర్మిస్తుండగా తమన్ సంగీతం అందిస్తున్నారు. సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీలో బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ కీలక పాత్ర చేస్తున్నారు.ప్రస్తుతం వేగవంతంగా షూటింగ్ జరుపుకుంటున్న ఓజి మూవీకి సంబంధించి ప్రస్తుతం ఒక న్యూస్ టాలీవుడ్ లో బజ్ గా మారింది. ఈ మూవీని సుజీత్ ఎంతో స్టైలిష్ గా తెరకెక్కించడం తోపాటు ఇందులో పవన్ కళ్యాణ్ లుక్స్ కూడా అదిరిపోనున్నట్లు చెప్తున్నారు. ఒకరకంగా ఈ మూవీ లుక్స్ పవన్ కెరీర్ బెస్ట్ గా నిలిచే అవకాశంగా ఉందని, అలానే రిలీజ్ తరువాత ఓజి మూవీ పవన్ ఫ్యాన్స్ తో పాటు నార్మల్ ఆడియన్స్ ని కూడా పక్కాగా ఆకట్టుకుంటుందని సమాచారం. కాగా ఈ మూవీని డిసెంబర్ లో రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.